http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

సోమవారం 16 జూన్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## నెలాఖరులోగా స్థానిక సంస్థల

# ఎన్నికల షెడ్యూల్

ముందు పరిషత్, ఆ తర్వాత పంచాయతీ..

15 రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్..



- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు
- స్థానిక ఎన్నికలకు 15 రోజుల గడువు మాత్రమే ఉంది
- కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని పొంగులేటి సూచన గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ముందుకెళ్లాలి
- గెలిచే అవకాశాలు ఉన్న

3



## నేడు కేబినెట్ సమావేశం

### ఎన్నికల షెడ్యూల్‌పై చర్చ!

### ఎన్నికలపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది చర్చ

హైదరాబాద్:

తెలంగాణ కేబినెట్ సోమవారం(రేపు) మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశం కానుంది. కేబినెట్ సమావేశంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకోనున్నారు. దీంతో, ఎన్నికలపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే చర్చ మొదలైంది. మరోవైపు.. ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం నిర్వహించే క్యాబినెట్ సమావేశంలో చర్చించిన అనంతరం ఎన్నికల తేదీపై స్పష్టత ఇస్తామని చెప్పారు. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. స్థానిక ఎన్నికలకు 15 రోజుల



## పుణెలో ఘోర ప్రమాదం

- నదిలో కూలిన వంతెన..
- అనేక మంది గల్లంతు!
- వీరిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా ఆరుగురిని స్థానికులు రక్షించినట్లు సమాచారం
- మిగతావారి కోసం గాలింపు



## ప్రతి సోమవారం విద్యుత్తు ప్రజావాణి

- గృహజ్యోతి పథకం అమలుకాకపోయినా, రీడింగ్‌లో తప్పులున్న ఫిర్యాదు చేసేయొచ్చు
- అవగాహన లేక ముందుకు రాని వినియోగదారులు
- విద్యుత్తు ప్రజావాణిని ఉపయోగించుకోవాలని కోరుతున్న అధికారులు
- ప్రచారం చేయని కారణంగా ప్రజలకు తెలియడం లేదు



## ఆత్మరక్షణ కోసమే ప్రతిదాడులు..

- అందుకు అంగీకరిస్తే ఆపేస్తాం
- ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి అబ్బాస్ అరాక్చీ వెల్లడి
- పరిస్థితులు డిమాండ్ చేస్తే తప్ప ఇజ్రాయెల్‌తో వివాదాన్ని పొరుగుదేశాలకు విస్తరించాలని ఇరాన్ భావించడం లేదు
- మరోవైపు టెహ్రాన్ అణ్వాయుధాలు తయారు చేస్తే తమకు ముప్పు ఉంది
- దానిని అడ్డుకునేందుకే అణు స్థావరాలపై దాడులు చేస్తున్నాం

## ప్రభుత్వ బడుల్లో అత్యాధునిక

# సాంకేతిక బోధన

- ఎన్జీవోలతో విద్యాశాఖ ఒప్పందం
- ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్ టెక్ సదుపాయాలను ప్రభుత్వం కల్పించనుంది
- రాష్ట్రంలో విద్యా నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచాలన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది
- ప్రజాప్రభుత్వం అమలు చేస్తోన్న కార్యక్రమాలు, పథకాలకు ఆకర్షితులై రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు వివిధ



హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ప్రముఖ ఎన్‌జీవో సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ ఎంవోయూలు కుదుర్చుకుంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధనా సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో ఎంవోయూ కుదుర్చుకున్నట్టు విద్యాశాఖ తెలిపింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్ టెక్ సదుపాయాలను ప్రభుత్వం కల్పించనుంది. ఇందుకు నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్ స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే ఆధ్వర్యంలో ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్‌దార్ నిర్వహిస్తోన్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ ఆధ్వర్యంలోనే ఎడ్యుకేట్ గర్ల్స్ లాంటి పేరొందిన సంస్థలతో విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకొంది. రాష్ట్రంలో విద్యా నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచాలన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలకు



## తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమే

- గోదావరి – బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం
- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ
- ఏపీ తీసుకుంటున్న చర్యలు.. 2014 రాష్ట్ర పునర్విభజన చట్టంతోపాటు నది జలాల బోర్డుల నియమాలను ఉల్లంఘిస్తుంది
- దీనిపై వెంటనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్రాన్ని కోరాలి

హైదరాబాద్

గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాంటి వేళ.. తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం లేఖ రాశారు. గోదావరి – బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే

# ఆత్మరక్షణ కోసమే ప్రతిదాడులు



**ఇంటర్నెట్‌డెస్క్:** అణుస్థావరాలే లక్ష్యంగా గగనతల దాడులకు దిగిన ఇజ్రాయెల్‌పై అంతే స్థాయిలో ప్రతిదాడి చేసిన ఇరాన్ కీలక ప్రకటన చేసింది. కేవలం ఆత్మరక్షణ కోసమే ‘టెల్ అవీవ్’పై దాడి చేయాల్సి వచ్చిందని పేర్కొంది. ఇస్లామిక్ రిపబ్లిక్‌పై ఇజ్రాయెల్ సైనిక చర్యను నిలిపివేస్తే.. తాము కూడా దాడులు ఆపేస్తామని ప్రకటించింది. ఈమేరకు ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి అబ్బాస్ అరాక్చీ వెల్లడించారు. శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం వరకు వందల సంఖ్యలో క్షిపణులను ఇరాన్ ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో సుమారు 10 మంది మృతి చెందగా.. 200 మంది వరకు గాయపడినట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. పరిస్థితులు డిమాండ్ చేస్తే తప్ప ఇజ్రాయెల్‌తో వివాదాన్ని పొరుగుదేశాలకు విస్తరించాలని ఇరాన్ భావించడం లేదని అబ్బాస్ అరాక్చీపేర్కొన్నారు. మరోవైపు టెహ్రాన్ అణ్వాయుధాలు తయారు చేస్తే తమకు ముప్పు ఉందని, దానిని అడ్డుకునేందుకే అణు స్థావరాలపై దాడులు చేస్తున్నామని ఇజ్రాయెల్ వాదిస్తోంది. వాటిని సమూలంగా నేలమట్టం చేసేంత వరకు దాడులు కొనసాగిస్తామని చెబుతోంది. ఈ నేపథ్యంలో అబ్బాస్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

### ఇజ్రాయెల్‌ది వ్యూహాత్మక తప్పిదం

ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ క్షేత్రమైన ‘ది సౌత్ పార్స్ క్షేత్రం’ ఇజ్రాయెల్ దాడి చేయడంపై అబ్బాస్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ క్షేత్రాన్ని ఖతార్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నట్లు చెప్పిన ఆయన.. ఇజ్రాయెల్ దుందుడుకు చర్యకు ఇదో ఉదాహరణ అని అన్నారు. యుద్ధాన్ని విస్తరించాలన్న కాంక్షతోనే ఇలాంటి ప్రమాదకర చర్యకు పాల్పడిందని వ్యాఖ్యానించారు. “వివాదాన్ని పర్షియన్ గల్ఫ్ వరకు లాగడం ఓ వ్యూహాత్మక తప్పిదం, యుద్ధాన్ని ఇరానియన్ భూభాగం దాటి విస్తరించాలనే ఉద్దేశంతోనే ఇజ్రాయెల్ ఇలాంటి చర్యలకు పాల్పడుతోంది” అని అబ్బాస్ అన్నారు.

### డేంజర్ లైన్ దాటేసింది


అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఇరాన్‌లోని అణుస్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ ఇప్పటికే డేంజర్ లైన్ దాటేసిందని అబ్బాస్ అన్నారు. ఇరాన్–అమెరికా మధ్య అణు చర్చలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ తరహా పరిస్థితులు ఎదురుకాకపోతే అమెరికాతో అణు ఒప్పందానికి మార్గం తెరిచే ఉండేదని అన్నారు. ఇజ్రాయెల్ దాడులకు అమెరికా మద్దతిస్తున్నట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని, అగ్రరాజ్యం గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోతే ఇజ్రాయెల్ తమపై దాడి చేసి ఉండేది కాదని తెలిపారు. తన తప్పు లేదని అమెరికా నిరూపించుకోవాలంటే ఇజ్రాయెల్ దాడులను బహిరంగంగా ఖండించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా టెల్ అవీవ్ చేస్తున్న దాడులపై ఐక్యరాజ్యసమితి ఉదాసీనత చూపిస్తోందని ఆరోపించారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిన ఇజ్రాయెల్‌ను కాదని, పాశ్చాత్య దేశాలు ఇరాన్‌ను తప్పుబడుతున్నాయని అన్నారు.

# దొరికిన మాజీ సీఎం విజయ్ రూపానీ భౌతికఖాయం



**గాంధీ నగర్:** భారత విమానయాన రంగంలో అత్యంత ఘోర విషాదం నింపిన అహ్మదాబాద్ ఎయిరిండియా బోయింగ్ 787–8 డ్రీమ్ లైనర్ విమాన ప్రమాద మృతులు వివరాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఆదివారం ఒంటిగంట సమయంలో గుజరాత్ బీజేపీ సీనియర్ నేత మాజీ సీఎం విజయ్ రుపానీ భౌతికకాయాన్ని వైద్యులు గుర్తించారు. కుటుంబ సభ్యుల నుంచి సేకరించిన డీఎన్ఏ ఆధారంగా రూపానీ భౌతికకాయాన్ని గుర్తించినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం భౌతికకాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందించే ఏర్పాట్లు ముమ్మరం చేశారు. రాజ్ కోట్‌లో రూపానీ అంత్యక్రియలు జరగనున్నాయి. జూన్ 12న సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి టేకాఫ్ అయిన %ూ×%171 బోయింగ్ 787–8 డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే కూలిపోయింది. అందులో ఉన్న 242 మందిలో 241 మంది మరణించారు. మృతుల్లో 68 ఏళ్ల రూపానీ ఉన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ అయిన కొద్ది సెకన్లలోని కూలిపోయింది. విమానాశ్రయ రన్‌వే నుండి కేవలం ఒక కిలోమీటరు దూరంలో ఉన్న మేఘానీ నగరం ప్రాంతంలోని బీజే మెడికల్ కాలేజీ క్యాంపస్ భవనంపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో విమానంలో ప్రయాణికులు సహా, మెడికల్ కాలేజీలో భోజనం చేస్తున్న వైద్య విద్యార్థులు, డాక్టర్లు,

# ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు.. భారతీయులకు అడ్వైజరీ



**ఇంటర్నెట్ డెస్క్:** ఇజ్రాయెల్– ఇరాన్ మధ్య దాడులతో పశ్చిమాసియాలో మరోసారి తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలోనే ఇరాన్‌లోని భారతీయులకు అక్కడి మన రాయబార కార్యాలయం పలు సూచనలు జారీ చేసింది. దేశంలో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా.. ఎవరూ భయాందోళనకు గురికావొద్దని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపింది. అదేవిధంగా టెహ్రాన్‌లోని దేశ రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలని సూచించింది. “ఇరాన్‌లోని భారత పౌరులు, భారత సంతతి వ్యక్తులు అప్రమత్తంగా వ్యవహరించాలి. అనవసర ప్రయాణాలు మానుకోవాలి. రాయబార కార్యాలయం సోషల్ మీడియా ఖాతాలను అనుసరించాలి. స్థానిక అధికారులు సూచించిన భద్రతా నిబంధనలు పాటించాలి” అని టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం ‘ఎక్స్’ వేదికగా తెలిపింది. ఓ గూగుల్ ఫాంను పోస్ట్ చేసి.. భారత పౌరులు తమ వివరాలను పొందుపర్చాలని సూచించింది. స్థానిక పరిస్థితులపై తాజా వివరాల కోసం ఓ టెలిగ్రామ్ లింక్‌ను షేర్ చేసింది. అదేవిధంగా హెల్ప్‌లైన్ నంబర్లను పోస్ట్ చేసింది. ఇరాన్‌లోని అణు, ఆయుధ, సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ శుక్రవారం భీకర దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. దీంతో టెహ్రాన్ సైతం ప్రతీకార దాడులకు దిగింది. ఇరాన్ అణు కార్యక్రమాన్ని, క్షిపణి వ్యవస్థలను సమూలంగా నిర్మూలించడమే తమ ధ్యేయమని నెతన్యాహు ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ ప్రయత్నంలో ఇది ఆరంభం మాత్రమేనని, మరిన్ని వైమానిక, క్షిపణి దాడులు చేపడతామని చెప్పారు. ఈ క్రమంలోనే ఇరాన్ ఆయుధ తయారీ

# వీరంతా మృత్యువును తప్పించుకున్నారిలా..



**న్యూఢిల్లీ:** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం చరిత్రలో పెను విషాదంగా నిలిచిపోనుంది. ఈ ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న మొత్తం 242 మంది ప్రయాణికులలో 241 మంది మృతి చెందారు. విశ్వాస్ రమేష్ అనే ప్రయాణికుడు మాత్రం ప్రమాదం నుంచి బయపడ్డారు. అయితే తల్లి మాట కారణంగా యమన్ వ్యాస్, సరైన పత్రాలు లేక జామిని, ప్రియా పటేల్, ట్రాఫిక్‌లో చిక్కుకుపోయి భూమి చౌహాన్ ఈ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ప్రమాదం జరిగిన జూన్ 12న గుజరాత్‌కు చెందిన యమన్ వ్యాస్ అదే విమానంలో ఎక్కేందుకు ఇంటి నుంచి బయలుదేరారు. కుమారునికి వీడ్కోలు పలికే సమయంలో వ్యాస్ తల్లి భావోద్వేగానికి లోనయ్యింది. ‘కొన్ని రోజులు ఇక్కడే ఉండవచ్చు కదా’ అని అడిగింది. అంతే తల్లి ప్రేమకు తలొగ్గిన వ్యాస్ వెంటనే తన విమాన టికెట్‌ను రద్దు చేసుకున్నాడు. ఈ విమానం టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే నేల కూలింది. విమాన ప్రమాదం వార్త వినగానే యమన్ దిగ్భ్రాంతికి లోనయ్యారు. తన తల్లే తనను కాపాడిందని ఆయన మీడియాకు తెలిపారు. యమన్ వ్యాస్ కొన్నేళ్లుగా యూకేలో పనిచేస్తున్నారు. రెండేళ్ల తర్వాత వడోదర వచ్చారు. తన కుటుంబంతో కొన్ని రోజులు ఉన్నాక, తిరిగి లండన్‌కు బయలుదేరారు. అయితే అతని తల్లి పట్టుబట్టడంతో తన ప్రయాణాన్ని రద్దు చేసుకున్నారు. దీంతో ఆయన విమాన ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. అహ్మదాబాద్‌లోని చంద్లోడియాకు చెందిన జామిని, ప్రియా పటేల్ కూడా ప్రమాదం నుంచి బయటపడ్డారు. వీరు తమ స్నేహితుని ఆహ్వానం మేరకు ఎయిర్ ఇండియా బోయింగ్ 787–8 డ్రీమ్‌లైనర్ విమానంలో లండన్ వెళ్లేందుకు సిద్ధమయ్యారు. వీరు విజిటర్ వీసాపై ప్రయాణానికి బయలుదేరారు. అయితే వీరి దగ్గర కొన్ని పత్రాలు లేని?? కారణంగా, విమానం ఎక్కేందుకు అనుమతి లభించలేదు. దీంతో నిరాశగా ఇంటికి తిరుగుముఖం పట్టారు. ఇంతలో విమాన ప్రమాదం గురించి వారికి తెలిసింది. ఇదేవిధంగా భారత్‌కు వచ్చిన బ్రిటన్ నివాసి భూమి చౌహాన్ అహ్మదాబాద్‌లో భారీ ట్రాఫిక్‌లో

## పుణెలో ఘోర ప్రమాదం



ఇంటర్నెట్ డెస్క్: పుణెలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇంద్రాయణి నదిపై ఉన్న ఓ వంతెన కుప్పకూలింది. ఈ ఘటనలో అనేక మంది పర్యటకులు గల్లంతయ్యారు. వీరిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా ఆరుగురిని స్థానికులు రక్షించినట్లు సమాచారం. మిగతావారి కోసం గాలింపు కొనసాగుతోంది. పుణె జిల్లాలోని ఇంద్రాయణి నదిపై కుందమాలా పర్యాటక ప్రాంతానికి ఆదివారం పర్యటకులు పోటెత్తారు. అక్కడున్న ఇనుప వంతెనపై అనేక మంది వచ్చి నిలబడిన క్రమంలోనే కొంతభాగం ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో అనేక మంది నదిలో కొట్టుకుపోయారు. వెంటనే రంగంలోకి దిగిన స్థానిక పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. పలువురిని రక్షించినప్పటికీ.. అనేక మంది జాడ తెలియరాలేదు. ఇంద్రాయణి నదిపై ఈ ఇనుప వంతెనను 30 ఏళ్ల క్రితం నిర్మించినట్లు స్థానిక ఎమ్మెల్యే వెల్లడించారు. ఇది కేవలం కాలినడక మార్గమే. ప్రమాద సమయంలో వంతెనపై దాదాపు 100 మంది ఉన్నారని, అందులో అనేక మంది ఒడ్డుకు చేరుకున్నప్పటికీ పలువురు గల్లంతయ్యారని చెప్పారు. ఇదిలాఉంటే, మహారాష్ట్రలో అనేక ప్రాంతాల్లో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. పుణెతోపాటు, పింప్రీ చించ్వాడ్ ప్రాంతాలకు వాతావరణశాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.




## నా భార్యకింకా తెలియదు..!

**అహ్మదాబాద్:** ప్రమాదానికి గురైన ఎయిరిండియా విమానం బీజే మెడికల్ కాలేజీ ప్రాంగణంలో ఓ టీ స్టాల్ వెనక కూలింది. ఆ టీ కొట్టు నడిపే సీతాబెన్ అనే మహిళ ప్రమాదం నుంచి త్రుటిలో తప్పించుకుంది. కాలిన గాయాలతో బతికి బయటపడింది. చెట్టుకింద టీస్టాల్లో నిద్రపోతున్న 14 ఏళ్ల కుమారుడు ఆకాశ్ మాత్రం మంటలకు బలయ్యాడు. తన వెనకగా చెలరేగుతున్న మంటల నుంచి సీతాబెన్ తప్పించుకుని పరుగెత్తుకుంటూ వస్తున్న వీడియో వైరల్‌గా మారింది. ఐసీయూలో కోలుకుంటున్న ఆమె మీడియాతో మాట్లాడింది. “నేను విమానాన్ని చూడలేదు. కానీ భారీ శబ్దం విన్పించింది. వెంటనే మంటలు, పొగ కమ్ము కుంటుండటంతో ఏమీ కన్పించకుండా పోయింది. భయపడి పరుగులు తీశాను” అంటూ గుర్తు చేసుకుంది.

### నా భార్యకింకా తెలియదు

సీతాబెన్ భర్త సురేశ్‌కుమార్ కూడా ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. “ప్రమాద సమ యంలో నేను ఇంట్లో ఉన్నా. టీ స్టాల్లో ఉన్న నా భార్యకు ఆకాశ్ లంచ్ బాక్స్ తీసుకెళ్లాడు. తర్వాత అక్కడే పడుకుని ప్రమాదానికి బలైపో యాడు” అంటూ కన్నీటిపర్యంతమయ్యాడు. “ఈ ఘోరం గురించి నా భార్యకు ఇంకా చెప్పలేదు. నా కొడుకు మృతదేహం గుర్తించలేనంతగా కాలిపోయింది. దాంతో పరీక్షల నిమిత్తం నా డీఎన్ఏ నమూనా ఇచ్చా” అంటూ గుండెలవిసేలా రోదించాడు.

## జిప్‌లైన్ తెగడంతో 30 అడుగుల ఎత్తు నుంచి కింద పడ్డ బాలిక



**ఇంటర్నెట్ డెస్క్:** జిప్‌లైన్ తెగడంతో ఓ బాలిక కింద పడి తీవ్ర గాయాలపాలైన ఘటన మనాలీలో వెలుగు చూసింది. దాదాపు 30 అడుగుల ఎత్తు నుంచి కింద పడ్డ బాలికకు పలు చోట్ల ఫ్రాక్చర్‌లు అయ్యాయి. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన బాలిక (12) త్రిష బిజ్వే మనాలీలో విహారయాత్రకు వెళ్లిన సందర్భంగా ఈ ప్రమాదం జరిగింది. జిప్‌లైన్ ద్వారా లోయమీదుగా కిందకు వస్తుండగా ఒక్కసారిగా తాడు తెగింది. దీంతో, చిన్నారి దాదాపు 30 అడుగుల ఎత్తు నుంచి లోయలో పడిపోయింది. చిన్నారిని తీవ్ర గాయాలయ్యాయని కుటుంబసభ్యులు తెలిపారు. శస్త్రచికిత్స కూడా జరిగిందని అన్నారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు బాధిత బాలిక తండ్రి తెలిపారు. ఇదిలా ఉంటే.. ఆదివారం ఉత్తరాఖండ్‌లో హెలికాప్టర్ కుప్పకూలింది. డెహ్రాడూన్ నుంచి కేదార్‌నాథ్ వెళ్తున్న సమయంలో గౌరికుండ్, త్రిజుగి నారాయణ్ మధ్య హెలికాప్టర్ కూలిపోయింది. ఇది ఆర్యన్ కంపెనీకి చెందిన హెలికాప్టర్ అని తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రతికూల వాతావరణమే ప్రమాదానికి కారణంగా సమాచారం. అంతకుమునుపు మరో హెలికాప్టర్ కూడా ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఈ వరుస ప్రమాదాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి సీరియస్ అయ్యారు. హెలీ సర్వీసులపై స్పెషల్ ఆపరేషన్ ప్రొసీజర్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

## మరో ఎయిరిండియా విమానంలో సాంకేతిక సమస్య

**లక్నో:** మరో ఎయిరిండియా విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. ఉత్తర ప్రదేశ్ నుంచి కోల్‌కతా బయల్దేరాల్సిన విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో సిబ్బంది ప్రయాణాన్ని నిలిపివేశారు. ముందస్తు షెడ్యూల్ ప్రకారం.. ఆదివారం (జూన్15)న ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్‌లోని హిండన్ విమానాశ్రయం నుంచి ఎయిరిండియాకు చెందిన ఎయిరిండియా విమానం కోల్‌కతాకు బయల్దేరాల్సి ఉంది. అయితే, ఎయిర్‌పోర్టు నుంచి విమానం టేకాఫ్ అవ్వాల్సి ఉండగా.. సాంకేతిక సమస్య తలెత్తింది.

# నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.. ఈ నెలాఖరులోగా స్థానికఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని పేర్కొన్నారు. సోమవారం కేబినెట్‌లో చర్చించాక ఎన్నికల తేదీపై స్పష్టత వస్తుందని మంత్రి పొంగులేటి వివరించారు. తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల అనంతరం.. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని మంత్రి పొంగులేటి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు 15 రోజుల గడువు మాత్రమే ఉందని.. కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు. గెలిచే అవకాశాలున్న అభ్యర్థులనే ఎంపిక చేస్తామని స్పష్టంచేశారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి మండలం, తిరుమలాయపాలెం మండలం, నేలకొండపల్లి మండలానికి చెందిన ముఖ్య నాయకులతో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమావేశం నిర్వహించారు. ఒక్కో మండలం వారీగా సమావేశం నిర్వహించిన మంత్రి%ొ% ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలపై మాట్లాడారు. ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్ వస్తుందని పేర్కొన్నారు. నాయకులు ఎవరైనా ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ఎన్నికలకు సిద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల్లో గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్న అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామని పొంగులేటి పేర్కొన్నారు. రాబోవు వారం రోజుల్లోనే అర్హులైన రైతు సోదరులందరికీ కుంట మొదలుకోని ఎన్ని ఎకరాలుంటే అన్ని ఎకరాల వరకు రైతు భరోసా, సన్నాలకు రైతు బోనస్ వారి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాల ఆవశ్యకతను ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నాయకులదేనని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించుకోవడమే కాదు%ొ% వాటి నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత కూడా నాయకులే చూసుకోవాలన్నారు.

రాబోయే వారం రోజుల్లోనే అర్హులైన రైతు సోదరులందరికీ కుంట నుంచి ఎన్ని ఎకరాలుంటే అన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. సన్నాలకు రైతు బోనస్ వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు. సంక్షేమ పథకాల ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నాయకులదేనని చెప్పారు. మీ గ్రామాల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించుకోవడమే కాదని.. వాటి నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత కూడా నాయకులే తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కోరారు.

**రైతులకు ఏరువాక శుభాకాంక్షలు..**

'అమితంగా ప్రేమించే పాలేరు నియోజకవర్గ రైతన్నలు ఏర్పాటు చేసుకున్న ఏరువాక కార్యక్రమంలో పాలుపంచుకున్నాను. ఆరుగాలం కష్టపడి దేశ ప్రజలకు ఆహార భద్రత కల్పించే రైతులకు ఏరువాక శుభాకాంక్షలు. ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్న తర్వాత రాష్ట్రంలో అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. రైతును రాజు చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయిన ఈనాడు మా ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహం ఇస్తోంది. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తోంది. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఇబ్బంది లేకుండా అందిస్తున్నాం. గత కేసీఆర్ ప్రభుత్వం వారి స్వార్థం కోసం మొదలుపెట్టిన సీతారామ ప్రాజెక్ట్‌ను వదిలేస్తే, వాటిని పూర్తి చేస్తూ సాగునీరు ఇబ్బందులు లేకుండా ఒక్క ఎకరానికి ఇబ్బంది లేకుండా నీటిని అందిస్తున్నాం. ఆ భగవంతుడి దయతో ఈ సంవత్సరం పదిహేను రోజుల ముందే నైరుతి రుతుపవనాలు పలకరించాయి. వ్యవసాయ సీజన్ కూడా మొదలైంది' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

**రేపటి నుంచి రైతు భరోసా..**

'ఆనాటి ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేలు రైతు బంధు ఇస్తే జూన్ 16 నుంచి వ్యవసాయానికి యోగ్యమైన ప్రతి ఎకరానికి పెట్టుబడి కోసం రూ. 12 వేలు మా ప్రభుత్వంలో ఇస్తాం. రాష్ట్ర ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు. ఆనాటి ప్రభుత్వం రూ.17 వేల కోట్లు రుణమాఫీ చేస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం రూ. 21 వేల కోట్లు రుణమాఫీ చేసింది. రైతు భరోసా ఇప్పటికే రెండు సార్లు ఇచ్చాం. రేపటి నుంచి మూడోసారి ఇస్తాం. వరి వేస్తే ఉరే అని గత కేసీఆర్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టింది. పేదల, రైతు పక్షపాత ప్రభుత్వంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. అయినా దేశంలో ధాన్యం పండించిన రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. ఉచిత కరెంట్, రైతు భరోసా ,నాణ్యమైన విత్తనాలు అందిస్తున్నాం. ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తోంది. రాష్ట్రంలో రైతులు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడు ఆశీర్వదించాలి' అని మంత్రి

## బీఆర్ఎస్ నేతలపై పెట్టే కేసుల ఎఫ్ఐఆర్‌లు..

# గాంధీ భవన్‌లో రెడీ అవుతున్నాయి



బీఆర్ఎస్ నేతలపై పెట్టే కేసుల ఎఫ్ఐఆర్‌లు గాంధీభవన్‌లోనే రెడీ అవుతున్నాయని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో సీక్రెట్ ఎఫ్ఐఆర్‌లు తయారవుతున్నాయని.. వాట్సాప్‌లో స్టేటస్ పెట్టినా కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులపై పెడుతున్న అక్రమ కేసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులపై పెడుతున్న కేసులన్నీ తప్పుడు కేసులే అని ఒక మాజీ పోలీసు అధికారిగా చెబుతున్నానని స్పష్టం చేశారు. . కొణతం దిలీప్‌పై ఆదిలాబాద్ జిల్లాలో అక్మ కేసులు పెట్టారని.. ఆయన్ను నిర్మల్ పోలీసులు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. నిర్మల్ కోర్టు మెజిస్ట్రేట్ దిలీప్‌కు బెయిల్ ఇస్తే వెంటనే కడెం పోలీసులు వచ్చారని పేర్కొన్నారు. ఇదెక్కడి ఆటవిక న్యాయమని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పాలనలో సీక్రెట్ ఎఫ్ఐఆర్‌లు అవుతున్నాయని మండిపడ్డారు. వాట్సాప్‌లో స్టేటస్‌లు పెట్టినా కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోర్త్ సిటీ పేరుతో రేవంత్ రెడ్డి ఫోర్ బ్రదర్స్ సిటీ అంటున్నారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి రూ.200 కోట్లతో అందాల పోటీలు పెట్టి తెలంగాణకు తలవంపులు తీసుకొచ్చారని మండిపడ్డారు. ఇంగ్లండ్‌కు చెందిన మ్యాగీ మిల్లా అనే మిస్ వరల్డ్ కంటెస్టెంట్ తనకు అవమానం జరిగిందని పోటీ నుంచి తప్పుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ నేతలు అసభ్యంగా ప్రవర్తించడంతో మ్యాగీ మిల్లా అందాల పోటీ నుంచి తప్పుకున్నారని పేర్కొన్నారు. స్ ఇంగ్లండ్ మాగీ మిల్లాకు తెలంగాణ ప్రజల తరపున కేటీఆర్ క్షమాపణ చెప్పారని గుర్తుచేశారు. కేటీఆర్ అమెరికా వెళ్లి తెలంగాణ గురించి మాట్లాతున్నందుకు, చెన్నై వెళ్లి దక్షిణ భారత దేశానికి జరుగుతున్న అన్యాయంపై మాట్లాడుతున్నందుకు కేసులు పెడుతున్నారా అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కార్ రేస్ పై అసెంబ్లీలో చర్చ ఎందుకు పెట్టలేదని రేవంత్ రెడ్డిని నిలదీశారు. కేటీఆర్ లై డిటెక్టర్ టెస్ట్ కు సిద్ధమని అంటే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కార్ రేస్ లో అసలు నిందితుడు రేవంత్ రెడ్డి అని కేసు పెట్టాను %ొ%.కానీ నాకు తెలియకుండానే పోలీసులు కేసును క్లోజ్ చేశారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సీఎం కాబట్టి కేసు పెట్టలేదని పోలీసులు అంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డికి ఒక న్యాయం, ఇంకొకరికి ఇంకో న్యాయం చట్టంలో ఉందా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సోదరుల దౌర్జన్యంతో మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకున్నారని.. అతనిపై చర్యలేవని నిలదీశారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే లై డిక్టేటర్ టెస్ట్ కు, బహిరంగ విచారణకు రావాలని సవాలు విసిరారు. కేటీఆర్‌కు ఇచ్చిన నోటీసులను వెంటనే విత్‌డ్రా చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో కేటీఆర్‌పై పెట్టిన కేసులపై

# బీజేపీలోకి స్వప్న?

**కొద్ది రోజులుగా కాంగ్రెస్‌కు దూరందూరం**
**పార్టీలో ప్రాధాన్యత లేదని సన్నిహితుల వద్ద ఆవేదన**
**కాషాయ కండువా కప్పుకొనేందుకు ఏర్పాట్లు**

**తాండూరు:** మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్నపరిమళ్ కాంగ్రెస్‌ను వీడి కాషాయదళంలో చేరనున్నారా..? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. అధికార పార్టీలో తనకు సరైన గౌరవం దక్కడం లేదని అసంతృప్తిగా ఉన్న ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇది తాండూరులో హాట్‌టాపిక్‌గా మారింది. పలువురు మాజీ కౌన్సిలర్లు సైతం స్వప్న బాటలో నడవనున్నట్లు సమాచారం.

**మహేందర్‌రెడ్డి వర్గం నుంచి..**

2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున పట్నం మహేందర్‌రెడ్డి వర్గం నుంచి చైర్‌పర్సన్ అభ్యర్థిగా స్వప్న రేసులోకి వచ్చారు. మరో వైపు ఇదే పార్టీ నుంచి రోహిత్‌రెడ్డి వర్గం తరఫున పట్లోళ్ల దీపనర్సింహులు చైర్‌పర్సన్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీచేశారు. 36 వార్డులున్న తాండూరులో మహేందర్‌రెడ్డి వర్గీయులు ఎక్కువమంది కౌన్సిలర్లుగా గెలుపొందారు. దీంతో చైర్‌పర్సన్ కుర్చీ కోసం పోటీ నెలకొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పలువురు నాయకులు కల్పించుకుని, చైర్‌పర్సన్ పదవీకాలాన్ని ఇద్దరూ చెరి సగం పంచుకోవాలని సూచించారు. మొదటిసారి స్వప్నకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో దీపకు వైస్ చైర్‌పర్సన్ కుర్చీ ఇచ్చి బుజ్జగించారు. అనంతరం జరిగిన రాజకీయ పరిణామాలు, కోర్టు కేసుల నేపథ్యంలో పదవీ కాలమంతా స్వప్ననే కొనసాగారు. ఈ నేపథ్యంలో కౌన్సిల్ సమావేశాలు నిర్వహించిన ప్రతీసారి గొడవలే జరిగాయి.



**రాష్ట్ర కమిటీ ఎన్నిక తర్వాతే..**

గత అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత స్వప్న కాంగ్రెస్‌లో చేరారు. అయితే పదవీ కాలం ముగిసిన తర్వాత ఆమె పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నుంచి ఆమెకు ఆహ్వానం ఆగిపోయింది. ఈ విషయమై తన సన్నిహితుల వద్ద పలుమార్లు ఆవేదన వ్యక్తంచేశారు. ఈక్రమంలోనే బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీవల పలు కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బీజేపీ రాష్ట్ర కమిటీ నియామకం తర్వాతే కాషాయ తీర్థం పుచ్చుకుంటారని తెలుస్తోంది.

## ప్రభుత్వ బడుల్లో అత్యాధునిక సాంకేతిక బోధన..

-మొదటిపేజీ తరువాయి

ఆకర్షితులై రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు వివిధ సంస్థలు ముందుకొస్తున్నాయని ప్రభుత్వం తెలిపింది. నందన్ నీలేకని నేతృత్వంలో ఏక్ స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేధ ఆధారిత ప్లాట్‌ఫామ్‌తో 540 పాఠశాలల్లో పనిచేస్తుంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో 5వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి ఐదో తరగతి వరకు తెలుగు, ఇంగ్లీష్ భాషలతో పాటు మ్యాథ్స్ బేసిక్స్‌ను ఈ సంస్థ అందిస్తుంది.


## తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమే

-మొదటిపేజీ తరువాయి

చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్ట్ డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్ సమర్పించడం.. తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను కేంద్రం ఆమోదించే లోపే.. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు రావాల్సి ఉండగా.. ఏపీ ఏకపక్షంగా ముందుకు వెళ్లుతుండడం అన్యాయమన్నారు. అయితే రెండు రోజుల క్రితం ఇదే అంశంపై కేంద్ర జలశక్తి మంత్రికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను ఆ లేఖలో వ్యతిరేకించడం పట్ల మంత్రి ఉత్తమ్‌ను హరీశ్ రావు పొగడ్తలతో ముంచెత్తారు. ఏపీ తీసుకుంటున్న చర్యలు.. 2014 రాష్ట్ర పునర్విభజన చట్టంతోపాటు నది జలాల బోర్డుల నియమాలను ఉల్లంఘిస్తుందని.. దీనిపై వెంటనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్రాన్ని కోరాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీశ్ రావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తగు చర్యలు తీసుకోవాలని.. అలాగే రాష్ట్ర నీటి హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ మీకు తోడుగా నిలుస్తుందని ఆ లేఖలో హరీశ్ రావు స్పష్టం చేశారు.

మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుండం.. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండడంతో శనివారం హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఇంకోవైపు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రాజెక్టల నిర్మాణం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఆ క్రమంలో వాటి గురించి ఆయన స్వయంగా కేంద్రం వద్దకు వెళ్లి చర్చిస్తున్నారు. కానీ తెలంగాణలో ఆ పరిస్థితి లేదు. రాష్ట్రంలో ప్రాజెక్టల నిర్మాణాలకు అనుమతి కూడా తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో బనకచర్ల వల్ల గోదావరి జలాల్లో తెలంగాణ వాటా కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన లేఖ రాశారు.

## కోరుట్లలో విషాదం.. విద్యుత్ షాక్‌తో ఇద్దరు మృతి..



### ఆరుగురికి గాయాలు

**జగిత్యాల:** కోరుట్లలో విషాదం చోటు చేసుకుంది. వినాయక విగ్రహాలు తరలిస్తుండగా ఇద్దరు యువకులు మృతి చెందారు. మరో ఆరుగురికి తీవ్రగాయాలయ్యాయి. బాధితుల్ని అత్యవసర చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ దుర్ఘటనలో మృతులు బంటిసాయి,వినోద్‌లుగా గుర్తించారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. బాలాజీ కళా ఆర్ట్స్ విగ్రహాల తయారి యజమాని అల్వాల వినోద్, బంటి సాయి అనే ఇద్దరు యువకులు కోరుట్ల పట్టణం శివారులోని వినాయక విగ్రహాల తయారు చేస్తున్నారు. అయితే, ఆదివారం షెడ్డులో ఉంచిన విగ్రహాలు తడిగా ఉండటంతో ఎండలో ఆరబెట్టేందుకు పక్కనే ఉన్న మరో షెడ్డుకు తరలించే ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నంలో కొండ్రికర్ల నుండి వచ్చే 133/11 కేవీ విద్యుత్ వైర్లకు 13అడుగుల వినాయక విగ్రహం తగిలింది. దీంతో ఆరు నుంచి తొమ్మిదిమందికి విద్యుత్ షాక్ తగిలింది. విద్యుత్ షాక్‌తో విలవిల్లాడుతూ ఒక్కసారిగా కుప్పకూలారు. ప్రమాదంతో అప్రమత్తమైన స్థానికులు కర్రల సాయంతో కరెంట్ షాక్ ప్రమాదాన్ని నిలువరించారు. అత్యవసర చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితుల్లో ఇద్దరు మృతి చెందారు. మిగిలిన బాధితులకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

## దాడికి పాల్పడ్డ తండ్రి, కొడుకును అరెస్టు చేయాలని గ్రామస్థుల రాస్తారోకో

**దండేపల్లి :** మంచిర్యాల జిల్లా మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ మల్టిపర్పస్ వర్కర్ ప్రభాకర్‌పై దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. గ్రామానికి చెందిన తండ్రి, కుమారుడు భారతారపు లింగయ్య, కుమారస్వామి భూమి విషయమై మహిళతో గొడవపడ్డారు. ఆమె జీపీ మల్టిపర్పస్ వర్కర్ ప్రభాకర్‌కు విషయాన్ని వివరించడంతో అతడు అక్కడికి చేరుకున్నాడు. దివ్యాంగుడైన ప్రభాకర్‌ను తండ్రి, కొడుకులు చితకబాదడడంతో అతడికి తీవ్ర గాయాలు కావడంతో అతడిని ఆసుపత్రిలో చేర్పించారు. దాడికి పాల్పడ్డ ఇద్దరిపై చర్యలు తీసుకోవాలని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎస్సై పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ గ్రామస్థులు రాస్తారోకో చేశారు. ఎస్సై తహసీనోద్దిన్ రాస్తారోకో ప్రాంతానికి చేరుకుని గ్రామస్థులను శాంతిం చేశారు. నిందితులపై చర్యలు తీసుకుంటామని సీఐ రమణమూర్తి హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు.

## ప్రతి సోమవారం విద్యుత్తు ప్రజావాణి

రాష్ట్రంలో వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలనే సదుద్దేశంతో ప్రతి సోమవారం విద్యుత్తు ప్రజావాణి నిర్వహిస్తున్నారు. ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి ప్రత్యేక చొరవతో గత సంవత్సరం జూన్‌లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సంవత్సరంలో కేవలం 120 దరఖాస్తులు వచ్చాయంటే స్పందన ఎలా ఉందో తెలుస్తోంది. ఎలాంటి ఇబ్బందులున్నా రాత పూర్వకంగా : విద్యుత్తు పరంగా ఎలాంటి సమస్య ఉన్నా కంప్లైంట్ చేయవచ్చు. మీటర్ పని చేయకపోయినా, రీడింగ్‌లో తప్పు వచ్చినా, వ్యవసాయం చేసే రైతులకు సిబ్బంది పరంగా ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఉన్నా గృహజ్యోతి పథకం అమలు కాకపోయినా, ఇలా ఎలాంటి సమస్య అయినా అధికారులకు రాత పూర్వకంగా తెలియజేయవచ్చు.

ప్రచారం చేయని కారణంగా ప్రజలకు తెలియడం లేదు : ప్రతి సోమవారం విద్యుత్తు ప్రజావాణిని తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తారు. మండల స్థాయిలో ఏఈ, సబ్ డివిజన్‌లో ఏడీఈ, డివిజన్‌లో డీఈలు ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అందుబాటులో ఉంటారు. అదే రోజు జిల్లా కేంద్రంలోని సర్కిల్ ఆఫీస్?లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎస్ఈ స్వయంగా కంప్లైంట్ స్వీకరిస్తారు. దీనిపై సరైన విధంగా ప్రచారం చేయని కారణంగా ప్రజలకు తెలియడం లేదు. అధికారులు దృష్టి సారిస్తే ఉపయోగించుకునే అవకాశం ఉంది. ప్రతి సోమవారం విద్యుత్తు ప్రజావాణిలో వచ్చిన

# మట్టిని మట్టుపెడుతున్న మందు



పుడమి గర్భంలోని జీవాన్ని హరిస్తున్నది కలుపు కాదు, కలుపును చంపేందుకు మానవులు చేస్తున్న చర్యలే. దానికి మూలకారణం గ్లైఫోసేట్' అనే నాన్-సెలెక్టివ్ హెర్బిసైడ్. ఇది వాడిన భూమిలో జీవమనేదే మిగలదు. ఈ రసాయనం పడిన చోట మట్టి శ్వాస కూడా తీసుకోలేదు. పంటల మీద పడితే మాడిపోతాయి. ఆ మందు వాడిన గడ్డిని తినే మూగజీవాలు సైతం చనిపోతాయి. రైతులు తీవ్ర అనారోగ్యాల బారినపడతారు. భూమిలో జీవానికి, భూమిపై మానవాళికి పెనుముప్పుగా మారిన ఈ గడ్డి మందును చాలా దేశాలు నిషేధించాయి. కానీ, మన దేశంలో మాత్రం యథేచ్ఛగా క్రయవిక్రయాలు జరుగుతుండటం శోచనీయం. అమెరికాలోని ఒక ప్రముఖ కంపెనీ 1970లో మొదటిసారిగా గ్లైఫోసేట్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చింది. ఇది మొక్కల్లోని ఒక ముఖ్యమైన ఎంజైమ్‌ను నిరోధించి, మొక్కల ఎదుగుదలను అడ్డగిస్తుంది. దీన్ని ప్రధానంగా కలుపు నివారణ కోసం వాడుతున్నప్పటికీ, ఇది పంటలు, మట్టిలోని ఇతర జీవులపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుంది. కూలీల ఖర్చులను తగ్గించేందుకు రైతులు గ్లైఫోసేట్‌ను విస్తృతంగా వాడుతున్నారు. కలుపును నివారిస్తున్నట్టు అన్నదాతలు భావిస్తున్నారు. కానీ, దీర్ఘకాలంలో భూసారం తగ్గిపోయి దిగుబడి పడిపోతుంది. అంతేకాదు, కర్షకులు కూడా రోగాల బారినపడి అనవసర ఖర్చుల భారం మోయాల్సి వస్తుంది. గ్లైఫోసేట్ పిచికారి మూలంగా నెలకు సగటున 12 మంది రైతులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నట్టు 2023లో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఒక అధ్యయనంలో తేలింది. ఎయిమ్స్ నివేదిక ప్రకారం.. గ్లైఫోసేట్ వ్యాప్తి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో గర్భస్థ శిశువుల వృద్ధిలో లోపాలు 18 శాతం వరకు పెరిగాయి. గ్లైఫోసేట్ వల్ల మట్టిలోని ఫంగై, బ్యాక్టీరియా వంటి సూక్ష్మజీవులు నశించి హ్యూమస్ ఉత్పత్తి నిలిచిపోతుంది. ఇది కార్బన్ నిల్వల తగ్గుదలకు దారితీసి, గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాన్ని పెంచుతుంది. తద్వారా వాతావరణ మార్పులకు ఇది పరోక్షంగా కారకమవుతుంది. దీని వాడకం గణనీయంగా పెరగడం వల్ల వాతావరణంపై దుష్ప్రభావాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఐరాస ఐపీసీసీ-2022 నివేదిక స్పష్టం చేసింది. జర్మనీ, ఆస్ట్రియా, ఫ్రాన్స్, ఇటలీ, నెదర్లాండ్స్ వంటి దేశాల్లో ఈ రసాయనంపై నిషేధం కొనసాగుతున్నది. 2018లో అమెరికాలోని కాలిఫోర్నియాలో ఈ రసాయనాన్ని ఉత్పత్తి చేస్తున్న కంపెనీపై ఓ రైతు కేసు వేశాడు. దుష్ప్రభావాలు ఉన్నట్టు రుజువు కావడంతో సదరు రైతుకు 289 మిలియన్ డాలర్ల పరిహారం చెల్లించాల్సి వచ్చింది. అమెరికాలో ఈ కంపెనీపై ఇప్పటివరకు ఇలాంటి కేసులు లక్షకు పైగా దాఖలయ్యాయి. ఆహార పదార్థాల్లో గ్లైఫోసేట్ అవశేషాలు ఎక్కువవుతున్నాయని కెనడాలో హెచ్చరికలు జారీ అయ్యాయి. 2022 నవంబర్‌లో కేంద్ర ప్రభుత్వం దీనిపై పాక్షిక నిషేధం విధించింది. కానీ, అది నామమాత్రమే. రసాయన కంపెనీల ప్రలోభాలకు లోనై పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు దీని వినియోగాన్ని ప్రోత్సహిస్తుండటం విషాదం. ఏపీ, తెలంగాణల్లో గతంలో 60 రోజులపాటు తాత్కాలికంగా నిషేధించారు. కానీ, ప్రస్తుతం ఇది మార్కెట్లలో విచ్చలవిడిగా లభిస్తున్నది. తమకు అధికారం లేకపోయినా కేరళ, సిక్కిం లాంటి రాష్ట్రాలు రాజకీయ సంకల్పంతో శాశ్వత నిషేధాన్ని అమలు చేస్తున్నాయి. కానీ, ఏపీ, తెలంగాణల్లో మాత్రం ఆ సంకల్పం కొరవడింది. ఈ రసాయనాన్ని వినియోగిస్తున్న రైతులు ఆర్థికంగా, శారీరకంగా చితికిపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యవసాయ శాఖ, పరిశోధన సంస్థలు తమ బాధ్యతను మరిచి కార్పొరేట్ కంపెనీల ప్రలోభాలకు తలొగ్గడంతో అన్నదాతల జీవితాలు ఆవిరైపోతున్నాయి. ఇప్పటికైనా గ్లైఫోసేట్‌పై శాశ్వత నిషేధం విధించాలి. జీవ, సేంద్రియ కలుపు నివారణ పద్ధతులను అభివృద్ధి చేయాలి. రైతులకు అవగాహన కల్పించాలి. రైతు శ్వాస ఆగకూడదంటే, మట్టిలో జీవం కొనసాగాలంటే, భవిష్యత్తు పంటల భద్రత కోసం ట్గ్లైఫోసేట్‌కు శాశ్వతంగా చరమగీతం పాడాలి. ఒక్క రైతే కాదు, మట్టి, ఒక తరం, దేశ భవిష్యత్తే ప్రమాదంలో ఉంది. దీన్ని మౌనంగా చూస్తూ ఉంటే మనం కూడా మట్టి గొంతు పిసికినవాళ్లమవుతాం. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, శాస్త్రవేత్తలు జీవరక్షణ యజ్ఞాన్ని ప్రారంభించాలి.

# తూర్పు ఆఫ్రికాలో ఇనుపపాము




తూర్పు ఆఫ్రికాలోని ప్రాంతాలను అనుసంధానించడానికి, కెన్యా నుంచి ఉగాండా వరకూ రైలు మార్గాన్ని నిర్మించాలని బ్రిటిష్ సామ్రాజ్య పాలకులు నిర్ణయించారు. చౌక శ్రమశక్తికి వెసులుబాటు కల్పించిన బానిసత్వ వ్యవస్థ అప్పటికే రద్దయ్యింది. దీంతో రైలు మార్గాన్ని నిర్మించడానికి కాంట్రాక్ట్ ప్రాతిపాదికన, తక్కువ ధరలో ఒప్పంద కార్మికులను భారతదేశం నుంచి తెచ్చుకోవచ్చు అనుకున్నారు తూర్పు ఆఫ్రికా వలస పాలకులు. దానికోసం 'ఇంపీరియల్ బ్రిటిష్ ఈస్ట్ ఆఫ్రికా కంపెనీ'ని 1888లో స్థాపించి, 1896లో మొంబాసా నుంచి విక్టోరియా సరస్సు దాకా రైల్వే ట్రాక్ నిర్మాణాన్ని ప్రారంభించారు. అవసరమైన కార్మికులు, సహాయక అధికారులను నియమించడానికి బాధ్యత వహించే ఒక ఏజెంట్‌ను కరాచీలో నియమించారు. ప్రధాన నియామక కేంద్రమైన లాహోర్‌లో ఒక బ్రాంచ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నారు. భారతదేశంలో రైల్వే నిర్మాణాన్ని ప్రారంభించిన దాదాపు 40 సంవత్సరాల తరువాతనే, తూర్పు ఆఫ్రికాలో రైల్ల నిర్మాణ ఆలోచన మొదలయింది. భారతదేశంలో అటువంటి నిర్మాణ పనుల్లో పనిచేసిన కార్మికుల మీద బ్రిటిష్ వారి దృష్టి పడింది. ఉచిత ప్రయాణం, ఉచిత భోజనం, జీతం, ఉచితంగా తిరుగు ప్రయాణం లాంటి జనాకర్షక హామీలతో, పంజాబ్‌లోని గ్రామాల నుంచి కేవలం మగ, యువకార్మికులను సమీకరించగలిగారు. బ్రిటిష్ ఇండియా స్టీమ్ నావిగేషన్ కంపెనీకి చెందిన ప్రత్యేక చార్టర్డ్ స్టీమర్లలో వారినందరినీ కరాచీకి పంపారు. అక్కడి నుంచి మొంబాసాకు దాదాపు 3వేల మైళ్లు, తొమ్మిది రోజుల ప్రయాణం. 1896 జనవరి 24న మొంబాసాలో 350 మంది పంజాబీల మొదటి జట్టుతో ఒప్పంద కార్మిక వ్యవస్థ అక్కడ ప్రారంభమైంది. 7,500 మంది నైపుణ్యం ఉన్న కార్మికులు, 20 వేల మంది నైపుణ్యం లేని కార్మికులు భారతదేశం నుంచి వెళ్లారు. మొత్తం మీద, రైల్వే నిర్మాణంలో 32 వేల మంది భారతీయులు ఉపాధి పొందారు. 1898లో రైల్వే నిర్మాణం 100 మైళ్ల దూరం వరకూ సాగింది. తీరం నుంచి 326 కి.మీ దూరంలో ఉన్న నైరోబీకి మే 1899లో చేరుకుంది. ఆ తరువాత అక్కడ అది కీలకమైన ఓడరేవు అయింది. అయితే 200 మైళ్ల ప్రయాణం తరువాత, రైల్వే నిర్మాణంలో అత్యంత భయంకరమైన అధ్యాయాలలో ఒకటి 1898లో త్సావో నది మీద వంతెన నిర్మాణ సమయంలో జరిగింది. నరమాంస భక్షక మగ సింహాల జత, కార్మికుల శిబిరాలకు చేరి, రాత్రిపూట గుడారాలలో నిద్రిస్తున్న కార్మికులను బయటకు లాగి భక్షించేవి. పది నెలల పాటు కొనసాగిన ఆ దాడిలో వందమందికి పైగా మరణించారు. వందలాది మంది కార్మికులు త్సావో నుంచి పారిపోవడంతో రైల్వే నిర్మాణం దాదాపు ఆగిపోయింది. ఆ సింహాలు కొంతకాలం తర్వాత, పనిలో ఉన్న పురుషులను వెంబడించడంలో నిపుణులయ్యాయి. సింహాలు అనుసరించిన పద్ధతులు అసాధారణమైనవి కావడంతో, ఆ రెండు మగ సింహాలూ కచ్చితంగా సింహాల శరీరంలోకి ప్రవేశించిన దెయ్యాలని భారతీయ కార్మికులు నమ్మడం మొదలుపెట్టారు. సింహాలను అంతం చేసే పని రైల్వే నిర్మాణాన్ని పర్యవేక్షించే ఇంజనీర్, లెఫ్టినెంట్ కల్నల్ జాన్ ప్యాటర్సన్ మీద పడింది. వారాల తరబడి నిరంతరాయంగా వెంబడించిన తర్వాత, ప్యాటర్సన్ ప్రాణాలకు తెగించి సింహాలను అంతం చేయగలిగాడు. వీటి నిర్మూలన ఆ రైల్వే చరిత్రలో ఒక భయంకరమైన అధ్యాయానికి ముగింపు పలికింది. 'దెయ్యం' 'చీకటి' అనే మారుపేరుతో వాటిని చెప్పుకునేవారు. రైలు నైరోబీ రైల్వే రిఫ్ట్ వ్యాలీ వైపు మళ్లిన తర్వాత ఆ ప్రాంతం మరీ ప్రమాదకరంగా మారింది. నిర్మాణం త్సావో నదికి చేరుకోకముందే, రైల్వే కార్మికుల మీద అక్కడి మాసాయి తెగ భయంకరంగా దాడి చేసింది. దానికి కారణం గతంలో (నవంబర్ 1895) ఇద్దరు మాసాయి గిరిజన బాలికల మీద అత్యాచారం జరగడమే. దానికి ప్రతిక్రియగా, మాసాయి తెగ దాదాపు ఆరు వందల మందికి పైగా రైల్వే కార్మికులను హతమార్చింది. మరొక ముఖ్యమైన ప్రతిబంధకం... అక్కడి సెత్సే దోమల కాటు. ఇవి కార్మికులలో నిద్ర జబ్బును సృష్టించేవి. క్లిష్టమైన భూభాగం కారణంగా చాలామంది మలేరియా, నల్ల జ్వరంతో మరణించారు. అనేక మరణాలకు అక్కడ ఏ వైద్య సదుపాయాలూ లేవు. పేలుడు పదార్థాలతో పని చేయడం వల్ల, వడదెబ్బల వల్ల, సొరంగాల తవ్వకాలలో కార్మికులు ప్రాణాలకు తెగించి పనిచేయాల్సి వచ్చేది. విక్టోరియా సరస్సుకి దగ్గరగా రైలు మార్గం విస్తరించడంతో నిర్మాణ పనుల్లో ఆటంకాలు మరింత పెరిగాయి. కార్మికుల పరిస్థితి మరింత దిగజారింది. అయినా భారతీయ ఒప్పంద కార్మికుల అకుంఠిత కృషి కారణంగా రైల్వే అథారిటీ ఆరేడు సంవత్సరాల వ్యవధిలోనే నిర్మాణాన్ని పూర్తి చేయగలిగింది. 1899లో తీరం నుంచి నైరోబీ వరకు, 1900 నాటికి నకురు ప్రాంతం వరకూ రైల్వే పనులు పూర్తయి, 1901లో విక్టోరియా సరస్సు తీరంలో కిసుము ప్రాంతానికి రైల్వే అథారిటీ చేరుకుంది. మొంబాసా నుంచి కిసుము దాదాపు 560 మైళ్ల దూరంలో ఉంది. కిసుముకు చేరుకునే నాటికి దాదాపు 2,500 మంది మరణించారు. 1903 నాటికి విక్టోరియా సరస్సు వరకు రైలు మార్గాన్ని వేగంగా అభివృద్ధి చేశారు. పూర్తిగా స్థానిక కార్మికులపై ఆధారపడి ఉంటే రైల్వే నిర్మాణం కనీసం ఇరవై సంవత్సరాలు పట్టేదని బ్రిటిష్ అధికారులే భావించారు. ఆ ప్రశంస, కీర్తి అక్కడి ఒప్పంద భారతీయ కార్మికులకే చెందుతాయి. రైల్వేను నిర్మించడానికి మొత్తం 31,983 మంది భారతీయ కార్మికులు పని చేశారు. 6,454 మంది వ్యక్తులు ట్రాక్‌లు వేయడం మూలంగా అశక్తులయారు. రైల్వే నిర్మాణం పూర్తయిన తర్వాత 6,724 మందిని వారి సంరక్షిత రాజ్యంలో పని చేసేందుకు తీసుకున్నారు. వీరిలో 2,000 మందిని మాత్రమే రైల్వే శాఖల్లో నియమించుకున్నారు. ఆఫ్రికా సమాజానికి ఆ రైల్వే అనేక విధాలుగా ఉపయోగపడింది. భారతీయ ఒప్పంద కార్మికులు పోషించిన పాత్రతో తరువాత ఆఫ్రికా సమాజంలో అనేక మార్పులొచ్చాయి. రైల్వే నిర్మాణానికి ప్రారంభ ఖర్చు 50 లక్షల డాలర్లుగా నిర్ణయించబడినా, దాని నిర్మాణానికి బ్రిటిష్ వారికి 90 లక్షల డాలర్ల వరకూ ఖర్చయింది. అది పార్లమెంటులోను, మీడియాలోను తీవ్ర ఆగ్రహాన్ని సృష్టించింది. నిర్మాణం ప్రారంభించకముందే, ఈ ఆలోచనను వ్యతిరేకించినవారు చాలా మంది ఉన్నారు. వీరిలో ఒకరైన హెన్రీ లాబౌచెర్ కామన్స్ సభలో బ్రిటిష్ విదేశాంగ మంత్రి జార్జ్ కర్జన్‌ను ఇలా ఆక్షేపించాడు: 'దీనికి ఎంత ఖర్చవుతుందో ఏ పదాలూ చెప్పలేవు/ దాని లక్ష్యం ఏమిటో ఏ మెదడూ ఊహించలేదు/ అది ఎక్కడి నుంచి మొదలవుతుందో ఎవరూ కనిపెట్టలేరు/ అది ఎక్కడికి వెళుతుందో ఎవరికీ తెలియదు... స్పష్టంగా అది ఒక ఉన్మాద లైను తప్ప మరొకటి కాదు' అని. ఉగాండా రైల్వేను లూనాటిక్ (ఉన్మాద/పిచ్చి) అనే పదంతో పేర్కొనడం అదే మొదటిసారి. 'లూనాటిక్ ఎక్స్‌ప్రెస్' అనే పదాన్ని చార్లెస్ మిల్లర్ 1971లో తన పుస్తకం 'ది లూనాటిక్ ఎక్స్‌ప్రెస్: యాన్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇన్ ఇంపీరియలిజం'లో ఉపయోగించాడు. అయితే కొంతమంది స్థానికులు ఆ ఎక్స్‌ప్రెస్‌ను 'ఇనుప పాము' అని పిలుచుకున్నారు. దానికి కారణం%-% ఇప్పుడు కెన్యాగా పిలువబడే ప్రదేశంలో యూరోపియన్లు అడుగుపెట్టడానికి వంద సంవత్సరాల క్రితమే, కిమ్నియోల్ అనే గిరిజన ప్రవక్త గడ్డి మైదానాల గుండా జారిపోయే ఒక క్రూరమైన 'ఇనుప పాము' గురించి మాట్లాడాడు. 'అది పశువులను మింగేస్తుందని, వారి భూములను దోచుకుంటుందని, దారిలో విధ్వంసం సృష్టిస్తుందని, ఆ మృగం, ఇంతకు ముందెన్నడూ చూడని ఒక రకమైన విదేశీయుడిని తీసుకువస్తుందని, ఒక రోజు వారి భూమిని పరిపాలించే వింతైన ఎర్రటి జుట్టు గల వ్యక్తిని తీసుకొస్తుందని' అతను చెప్పాడు. అతను చేసిన ప్రవచనం ఒక విషయాన్ని స్పష్టపరిచింది%-% అక్కడి ప్రజలకు కష్టాలు రాబోతున్నాయని! కిమ్నియోల్ ప్రవచనాలు నిజమని తేలినప్పటికీ 'ఇనుప పాము' ఆ ప్రజల జీవితాలను ఆయన కూడా ఊహించలేని విధంగా మార్చింది. ఆశ్చర్యంగా బ్రిటిష్ పత్రికలు సైతం దానిని 'ఇనుప పాము' అనే అన్నాయి, ఎందుకంటే దాని నిర్మాణ సమయంలో అపారమైన సంపద వృథా అయింది. ఆ ప్రాంతంలో నివసించిన తెగలు రైల్వే నిర్మాణాన్ని ప్రతిఘటించాయి. ఈ రైలు మార్గం ఉగాండా, కెన్యా అంతర్భాగాలను, కెన్యాలోని హిందూ మహాసముద్ర నౌకాశ్రయాన్ని మొంబాసాతో అనుసంధానించింది. మొదటి ప్రపంచ యుద్ధంలో తూర్పు ఆఫ్రికాలో జర్మనీని ఓడించడానికి బ్రిటిష్ వారికి సహాయపడి, ఇతర వలస రాజ్యాలతో కమ్యూనికేషన్ కొనసాగించడానికి చాలా ముఖ్యమైనదిగా మారింది. రైల్వే రాకముందు నైరోబీ జనావాసాలు లేని చిత్తడినేల. నేడు నైరోబీ కెన్యాలో ముప్పై లక్షలకు పైగా జనాభా ఉన్న అతిపెద్ద నగరం. నిద్రాణస్థితిలో ఉన్న తీరప్రాంతం మొంబాసా అనంతరం పట్టణమై, ఆధునిక ఓడరేవుగా రూపాంతరం చెందింది. కెన్యాతో పోలిస్తే ఉగాండాకు ఇప్పుడు వ్యవసాయం నుంచి సమృద్ధిగా రాబడి వస్తోంది. 1938 నాటికి, పత్తి సాగు ఒక్కటే 30 లక్షల ఎకరాల భూమిని ఆక్రమించింది. 1900%-%04 సంవత్సరాల మధ్య బ్రిటిష్ తూర్పు ఆఫ్రికా కమిషనర్‌గా ఉన్న చార్లెస్ ఎలియట్ వీటన్నింటినీ గమనించి ఇలా వ్యాఖ్యానించాడు: 'ఒక దేశం రైల్వేను సృష్టించడం అసాధారణం కాదు, కానీ రైల్వేనే ఒక దేశాన్ని సృష్టించడం అసాధారణం.'

## తలకొండపల్లి, మండలంలోని వివిధ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి, మండలంలోని వెల్జాల్ గట్టి ఇప్పలపల్లి గ్రామలలోని రైతు వేదిక భవనం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కావున రైతులు ప్రజలు నాయకులు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అందరూ రైతులను కూడా తీసుకొని వచ్చి ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించవలసిందిగా దోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.రైతు భరోసా కోసం కొత్తగా పొలం పాస్ బుక్ రైతు భరోసా రాణి వారు రైతు వేదికలలో పొలం పాస్ బుక్ ఆధార్ కార్డు బ్యాంక్ పాస్ బుక్ మొబైల్ నెంబర్ వంటి వివరాలు రైతు వేదికలలో సమర్పించలని చివరి తేదీ 20-6-2025 వరకు వుంటుందని దోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.

## అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి రియల్ ఎస్టేట్ సభ్యుల సన్మానం



**అగ్నిధారన్యూస్ ఖమ్మం** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపర మేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి నేలకొండపల్లిలో మండల రియల్ ఎస్టేట్ సభ్యులచే ఘనంగా సన్మానం జరిగింది. రియల్ ఎస్టేట్ మండల అధ్యక్షులు తెల్లగొర్ల లింగస్వామి ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. డాక్టర్ దివ్యమూర్తి ప్రతిభను గుర్తించి శాలువాతో ఈ సన్మానం చేసినట్టు రియల్ ఎస్టేట్ సభ్యులు తెలియజేశారు. ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటి వరకు తనకు 112 చోట్ల సన్మానం జరిగిందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో కట్టెకోల చిన్ని కృష్ణయ్య, చింతలపాటి భాస్కర్, కట్టెకోల వెంకటేశ్వర్లు, సూరేపల్లి జ్ఞానరత్నం, తోళ్ల వీరస్వామి, తేజావత్ రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## టైగర్ కన్జర్వేషన్ రిజర్వు జీవోను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి



**కాగజ్ నగర్ :** కుమురంభీం టైగర్ కన్జర్వేషన్ రిజర్వు జీవోను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి సిర్పూర్ శాసన సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎటువంటి సంప్రదింపులు లేకుండా ఏక పక్షంగా, ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జీవో నం.49 ను తీసుకువచ్చిందని ఆరోపించారు. జీవో వల్ల జిల్లాలోని రైతులకు, గిరిజనులకు, గిరిజనేతరులకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల్లోని దాదాపు 4 లక్షల ఎకరాల అటవీ ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటించడంతో అభివృద్ధి పూర్తిగా కుంటుపడి, ప్రజలు తిరగలేని పరిస్థితి దాపురిస్తుందని తెలిపారు. ఇప్పటికే పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ రోడ్లకు కనీసం మరమ్మతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇంకా కన్జర్వేషన్ రిజర్వు పేరిట అటవీ అనుమతులు వచ్చే పరిస్థితి ఉండదని విమర్శించారు. గ్రామాల్లో సీసీ రోడ్లు వేయలేని పరిస్థితి వచ్చిందని, తాగునీటికి బోరింగ్లు వేయనీయకుండా అటవీ అధికారులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఇక టైగర్ కన్జర్వేషన్ రిజర్వు పేరిట అటవీ అధికారులు పెట్రేగి పోయి ప్రజల మాన ప్రాణాలతో చెలగాటం ఆడటం జరుగుతుందని ఆరోపించారు. జీవో నంబర్ 49పై ఆదివాసీ సంఘాలు ఆందోళన చేస్తుంటే, కనీసం మాట మాత్రం కూడా గిరిజన ఇన్‌చార్జి మంత్రి సీతక్క మాట మాత్రం స్పందించక పోవడం అన్యాయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీసి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రేపటి నుంచి బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్ కార్యాలయాల ఎదుట జీవో నం.49 ప్రతులను దహనం చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, పట్టణ అధ్యక్షులు శివ, మాజీ ఎంపీపీ కొప్పుల శంకర్, మండల అధ్యక్షులు పుల్ల అశోక్, మాజీ ఎంపీటీసీ గణపతి, తిరుపతి, గజ్జల లక్ష్మణ్, తిరుపతి గౌడ్, మహేష్, చిలుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి



**బెల్లంపల్లి :** తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు యూనియన్ మంచిర్యాల జిల్లా జేఏసీ అధ్యక్షుడు కట్ట రాంకుమార్ తెలిపారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంటా చౌరస్తాలో సింగరేణి అన్వేషణ విభాగం ప్రహరీని ఆనుకుని ఉన్న స్థలాన్ని ఆటో యూనియన్‌కు కేటాయించాలని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లకు భోజన వసతి, మీటింగ్ హాల్ ఏర్పాటు చేసుకోవడానికి ప్రస్తుతం ఉన్న ఆటో స్టాండ్ స్థలాన్ని కేటాయిస్తూ అనుమతినివ్వాలని కోరారు. పట్టణంలో ఉన్న పలు ఆటో స్టాండ్ స్థలాలు కబ్జాలకు గురయ్యాయని, భవిషత్తులో ఆ స్థలాలు మరింతగా కబ్జా కాకుండా కలెక్టర్ చొరవ చూపాలని పేర్కొన్నారు. 30 సంవత్సరాలుగా ఆటోలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నామని వివరించారు. కబ్జాలను అడ్డుకోకపోతే తాము రోడ్డున పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పల్లెటూరి బస్టాండ్ వెనుక ప్రస్తుత ఆటో స్టాండ్‌ను కొంతమంది కబ్జా చేయడానికి యత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ స్థలాన్ని ఆటో యూనియన్‌కు మంజూరు చేయాలని కోరారు.

## పుట్టిన ఊరుకు సేవ చేయడం ఎంతో అదృష్టం

వెల్దండ మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** పుట్టిన ఊరుకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని వెల్దండ మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి అన్నారు. ఆదివారం వెల్దండ మండలం కొట్ర గ్రామంలో కరాటే మాస్టర్ నీరటి కుమార్ పర్యవేక్షణలో శిక్షణ పొందిన 52 మంది విద్యార్థుల కు బెల్టులు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు బెల్టులు అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో అవసరం ఉందన్నారు.మాస్టర్ కుమార్ తన సొంత ఖర్చులతో పురిటి గడ్డ ఋణం తీర్చుకునే దిశగా ఉచితంగా కరాటే నేర్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలస్వామి, మాజీ ఎంపీటీసీ రాములు, మార్షల్ ఆర్ట్స్ కరాటే గౌరవ అధ్యక్షుడు నాగరాజు గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు జోగయ్య, గండికోట రాజు గ్రామస్తులు ఆంజనేయులు కర్ణాకర్ రావు రాజు చారి, కృష్ణ, అశోక్ మల్లేష్, శ్రీను విద్యార్థులు ఉన్నారు.

## మాజీ సర్పంచ్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు.



**ముత్తారం అగ్నిదార న్యూస్** ముత్తారం మండలంలోని అడివిశ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ దుబాసు శ్రీనివాస్ ,తల్లి దుబాసి మల్లెసవ్వ ఇటీవల మరణించగా మల్లెసవ్వ చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ,అలాగే మండల కేంద్రంలో ని ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కట్ల రవీందర్ రెడ్డి,ని పరామర్శించారు వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పోతుపెద్ది కిషన్ రెడ్డి,మాజీ ఎంపీపీ అత్యే చంద్రమౌళి,మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్రావు,మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,ముత్తారం గ్రామం శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్,సీనియర్ నాయకులు చల్ల సమ్మయ్య,మల్యాల రాజయ్య,అమ్ము కుమార్, ఆల్గం రాజయ్య,బల్ల రవి,పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనసూయమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు




**ముత్తారం అగ్నిదార న్యూస్** ఆదివారంనాడు ముత్తారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో పెద్దపెల్లి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు చంద్రపట్ల సునీల్ రెడ్డి వారి అమ్మ పేరుతో ఏర్పాటు చేసిన చంద్రపట్ల అనసూయమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రేనే హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిబిరానికి అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించు కున్నారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు బిజెపి ప్రభుత్వం ఎప్పుడు పేద ప్రజలకు అండగా ఉంటుందని రాబోయే కాలంలో తెలంగాణలో కాషాయం జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పెట్టుకొని తెలంగాణలో ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త పనిచేస్తున్నారని తెలిపారు.మంథని లో పేదవారికి ఏ ఆపద వచ్చినా అనసూయమ్మ చారిటబుల్ ట్రస్టు అందుబాటులో ఉంటుందని అని అన్నారు.ఈ కార్యక్రమం లో భారతీయ జనతా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎర్రవెల్లి హరీష్ రావు,జిల్లా కార్యవర్గ సభ్యులు పెయ్యాల కుమార్,మాజీ అధ్యక్షులు బిరుదు గట్టయ్య,సీనియర్ నాయకులు దేవునిరి కొమురయ్య,బియ్యని శ్రీనివాస్,పిట్టల రాయమల్లు,ఐత శ్రీనివాస్,పలువురు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రభుత్వ పథకాలలో రైతు భరోసా కూడా ఒకటి,దేశానికి వెన్నముక్క వంటి రైతులు పంటలు పండించేందుకు పెట్టుబడి సాయం అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం,అన్నదాతల కోసం ఒకేసారి రైతు భరోసా నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు.అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఇప్పటి వరకూ దశల వారీగా ఇచ్చిన రైతు భరోసా డబ్బులను ఈసారి ఒకే విడతగా చెల్లించాలి అనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో,ఒకేసారి ఎకరాకు రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం తో సోమవారం రోజు మన నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి అచ్చంపేట శాసనసభ్యులు డా. వంశీకృష్ణ కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి చొరువతో దాదాపు జిల్లాలో 85000 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జామకానున్నాయి. ఈ గొప్ప నిర్ణయం తీసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నాగర్ కర్నూల్ జిల్లా రైతాంగం తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని లింగసాంపల్లి గ్రామానికి చెందిన రామచంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది ...ఈ విషయాన్ని లింగసాంపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తక్షణ సహాయం కింద వారి మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరశురాములు, శేఖర్ రెడ్డి, భీమయ్య సత్యం అజయ్ ఉదయ్ శంకర్, బీరయ్య, శ్రీను నిరంజన్ శివ లింగారెడ్డి,ఆశ వర్కర్లు,గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక,ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కి ఘన స్వాగతం..




**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 15**మంత్రిగా.. ప్రమాణస్వీకారం చేసి, బాధ్యతలు స్వీకరించిన తర్వాత,తొలిసారిగా మందమర్రి పట్టణానికి విచ్చేసిన కార్మిక,ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలుకుతూ. శాలువా గజమాలతో.. సత్కరించటం జరిగింది.ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ నాయకులు ఏడుకొాల,పవన్ కుమార్, మైనార్టీ నాయకులు ఎండీ, ఇషాక్,వేముల శ్రీనివాస్,యువ నాయకులు ఎండీ,జావిద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత మంత్రి వివేక్ వెంకటస్వామి



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 15** మందమర్రి మండలంలోని సండ్రన్ పల్లి గ్రామంలోని కే అర్ గార్డెన్స్లో.. నిర్వహించిన కార్యక్రమంలో..ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ను అందజేశారు. తెలంగాణ రాష్ట్ర కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి డా.వివేక్ వెంకటస్వామి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఈ సందర్భంగా..మంత్రి మాట్లాడుతూ. ఇది కేవలం ఇండ్ల ప్రొసీడింగ్స్ ఇచ్చే కార్యక్రమం కాదు,ఇది ప్రజలకు ఇచ్చిన హామీకి నిలబెట్టే ఉదాహరణ.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇచ్చే వరసలో ఇది ఒక తొలి అడుగు అని, చెప్పారు. తరువాత సారంగపల్లి గ్రామంలో..ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు సిద్ధం రాజమల్లు, గీతాంజలి ఇంటి భూమిపూజలో.. పాల్గొన్న మంత్రి,అభివృద్ధికి తొలి ఇటుక వేస్తున్న ఈ సందర్భం ఎంతో ప్రాధాన్యత గలది అని తెలిపారు.ఇది కేవలం ఇండ్ల పంపిణీ కాదని,అర్హులైన వారికి న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని,మంత్రి స్పష్టం చేశారు.

## మానవత్వం చాటిన మంత్రి వివేక్ వెంకటస్వామి



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 15** మందమర్రి పట్టణానికి చెందిన అఖిలేష్ అనే యువకుడు రోడ్డుప్రమాదంలో.. తీవ్రంగా గాయపడి, చేయి విరిగిపోయి అత్యవసర చికిత్స అవసరమైన సందర్భంలో,విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన, తెలంగాణ రాష్ట్ర మైనింగ్ మరియు కార్మిక శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి 180,000 రూ.ఎల్ ఓ సివిడుదల చేసి, యువకుడి ప్రాణాన్ని కాపాడారు.ఈ సహాయంతో.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అఖిలేష్ ప్రస్తుతం నిలకడగా ఉండగా,అతని కుటుంబ సభ్యులు మంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మున్సిపాలిటీలోని 5వ వార్డు నందు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శ్రీరాములు, సీరియల్,శివ,గణేష్, చింటూ,గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎంతగానో కృషి చేస్తున్నారని రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు తగిన కృషి చేయడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి, ఏంసి డైరెక్టర్ అజీమ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రెను రెడ్డి, డేవిడ్,మాజీ ఎంపీటీసీ యాదయ్య డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు బొల్ల యాదగిరి ముదిరాజ్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాయక్, శ్రీను శేఖర్, గణేష్, పర్వతాలు దేవేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్రంలోనీ పద్మ కృష్ణయ్య తండ్రి బాలయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం ఆర్థిక పరిస్తుతుల వలన అసంపూర్తిగా మిగిలిపోవడం జరిగింది.స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ని సంప్రదించగా వెంటనే స్పందించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా పూర్తి స్లాబ్ నిర్మాణం స్టీల్ సిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,విఠల్ తది తరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు ద్వారా నిరుపేద విద్యార్థి పై చదువులకు భరోసా

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం తాళ్లగుట్ట తండా నిరుపేద కుటుంబానికి చెందిన చిట్టి 7వ తరగతి చిట్టి విద్యార్థిని కి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ గత సంవత్సరం 6 తరగతి చదివించడం అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఏడవ తరగతి చదువుటకు ట్రస్టు ద్వారా లెటర్ ఇవ్వడం జరిగింది. చిట్టి అనే విద్యార్థి కి తల్లిదండ్రులు లేనందున కుటుంబంలో ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఈ సంవత్సరం కూడా పై చదువుల కొరకు వారిని ఆదరించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆమనగల్ ప్రజ్ఞ ప్రైవేట్ స్కూల్లో తన సొంత డబ్బు తో చదివించడం జరుగుతుంది అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# దేశంలో సిపిఐ పాత్ర లేని పోరాటం లేదు- విజయ రాములు

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** దేశంలో సిపిఐ పాత్రలేని పోరాటం లేదని, ఎర్రజెండాను ఎవరు అంతం చేయలేరని సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు అన్నారు.ఆదివారం వనపర్తి సిపిఐ ఆఫీస్ లో వనపర్తి టౌన్ మహాసభ గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. జిల్లా కార్యదర్శి కే విజయ రాములు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ.. దేశంలో సిపిఐ ఆవిర్భవించిన వందేళ్ళలో దేశ స్వాతంత్రం కోసం, తెలంగాణ విముక్తి కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సిపిఐ పోరాడి విజయం సాధించింది అన్నారు. కష్టజీవుల పక్షాన చట్టసభల్లో బయట పోరాటాలు సాగించి అనేక చట్టాలను సాధించిందన్నారు. సిపిఐ పోరాటంతోనే భూసంస్కరణ, పేదలకు ఇండ్లు పింఛన్లు వంటి పథకాలు వచ్చాయన్నారు. కమ్యూనిస్టుల పని అయిపోయిందని కొందరు అంటున్నారని ఎర్రజెండా శాశ్వతం అన్నారు. ప్రపంచంలో దేశంలో కష్టజీవుల శ్రమ దోపిడి ఉన్నంతకాలం ఎర్రజెండా ఎగురుతూనే ఉంటుంది అన్నారు. దేశంలో రాష్ట్రంలో పాలకులు ఇచ్చిన హామీల అమలుకై పోరాడాలి అన్నారు. వనపర్తి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లోకి వార్డుల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పోరాడితేనే పార్టీ విస్తృతం అవుతుందన్నారు. అందుకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని కోరారు.పట్టణ కార్యదర్శి రమేష్,సహాయ కార్యదర్శి ఎర్రకురుమయ్య ప్రతినిధులు చిన్న కురుమయ్య, పృథ్వీనాదం జయమ్మ,శిరీష, శ్రీదేవి,వెంకటమ్మ,ఎత్తం మహేష్ శాంతయ్య విష్ణు, చందు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# దివ్యాంగుల సమస్యలను పరిష్కరించండి.

**రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం అందజేత**



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం లో దివ్యాంగులు చాలా దుర్భర జీవితం గడుపుతున్నారని వారిని రాష్ట్ర ప్రభుత్వం పక్షాన తమరు చొరవ తీసుకొని దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వికలాంగుల నెట్ వర్క్ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గోదావరిఖని కి మొదటి సారిగా మంత్రి హోదాలో వచ్చిన సందర్భంగా ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఈ ప్రాంతంలో ప్రతి పబ్లిక్ ప్రైవేట్ సెక్టారులో మరియు ప్రభుత్వ శాఖలలో 5 శాతం ఉద్యోగాలు ఖచ్చితంగా భర్తీ చేసేలా చర్య తీసుకోవాలని ఆయన కోరారు.అదేవిధంగా అర్హత గల ప్రతి దివ్యాంగుల కుటుంబానికి అంత్యోదయ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం జి.వో. పాస్ చేసిందని కాని అది ఎక్కడ అమలు కావడం లేదని ఆయన పేర్కొన్నారు. దీనిపైన చర్య తీసుకొని తక్షణమే దివ్యాంగుల కుటుంబాలకు అంత్యోదయ కార్డులు ఇప్పించగలరని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా రాజీవ్ యువ వికాసం మరియు ఇందిరమ్మ ఇండ్లలో ప్రభుత్వం ఇచ్చే 5% రిజర్వేషన్ గాక సానుభూతి ఆలోచించి ఇంక ఎక్కువ మందికి లభించే లబ్ది జరిగేలా చర్య తీసుకోగలరని మరియు ప్రతి పబ్లిక్ ప్రైవేట్ ప్రభుత్వ శాఖల్లో ఖచ్చితంగా దివ్యాంగులకు సంబంధించిన కార్యాలయాలు క్రింది ఫ్లోర్లోనే ఉండేలా మరియు వాటికి రాంపులు ఉండేలా ప్రభుత్వ శాఖలను ఆదేశించగలరని ఆయన మంత్రి కి ఇచ్చిన వినతి పత్రం లో కోరారు. అదేవిధంగా సదరన్ సర్టిఫికెట్ కలిగియుండి అర్హత యున్న ప్రతి దివ్యాంగుడికి కొత్త పెన్షన్స్ మంజూరు చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో దివ్యాంగులకు తమిళనాడు రాష్ట్రంలోలాగ 5% రిజర్వేషన్ కల్పించి వికలాంగులకు న్యాయం చేయగలరని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఖని లో అడ్లూరికి ఘన స్వాగతం



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,వికలాంగులు,వృద్ధుల సంక్షేమం ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి వచ్చిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు గోదావరిఖనిలో ఘన స్వాగతం లభించింది.ఆదివారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.రామగుండం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు.శాలువా కప్పి సత్కరించారు.పూల బొకే అందజేశారు.శుభాకాంక్షలు తెలిపారు.

# పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా :** 2007-2008 పదవ తరగతి విద్యార్థులు ఆదివారం వనపర్తి లోని తరుణి బంకెట్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు లలిత పబ్లిక్ పాఠశాల కరెస్పాండెంట్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి ని వారికి విద్య బుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులు శివరాజు ,దనుంజయ్, భీష్మాచారి, నరేష్, వరలక్ష్మి,రవి, శ్రీనివాసులు, రాజు,హరికృష్ణ లాను ఘనంగా సన్మానించి పాఠశాలతో ఉపాధ్యాయులతో వారికున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రతి వ్యక్తి జీవితాన్ని తీర్చి దిద్దడంలో గురువు పాత్ర వెలకట్ట లేనిదని అలాంటి గురువుల మార్గనిర్దేశంతో తామంతా వివిధ స్థాయిల్లో విలువలతో కూడిన జీవి తాలను గడుపుతున్నామని ఎప్పటికీ విధ్యనేర్పిన గురువులకు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ గురువుల ఔన్నత్యాన్ని కొనియాడారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు గురువులను గుర్తుంచుకొని ఘనంగా సన్మానించదామనేది గురువుకు దక్కిన గౌరవమని తమ విద్యార్థులందరూ వారు ఎంచుకున్న రంగాల్లో విలువలతో కూడిన విజయాలను పొందాలని సమాజానికి సేవ చేయడంలో ముందుండాలని సూచించారు. అదేవిధంగా లలిత పబ్లిక్ స్కూల్ అనేది వటవృక్షం లాగా ఎందరికో ఆశ్రయం ఇచ్చి ఉద్యోగ ఉపాధి కల్పించడం వల్లనే తమలో చాలా మందిమి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా కాలేజీల్లో అధ్యాపకులుగా మంచి జీవితాలను పొందామని దానికి కారకులైన రామకృష్ణారెడ్డి కి రుణపడి ఉంటామని అన్నారు.పాఠశాల కరెస్పాండెంట్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ విద్యాసంస్థ 25ఏళ్లుగా నిష్ణాతులైన విలువలతో కూడిన ఉపాధ్యాయులతో బోధన అందించడం వల్లనే ఎంతోమంది విద్యార్థులు వివిధ రంగాల్లో ప్రస్తుతం రాణిస్తున్నారని అందుకు కారణమైన ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందిస్తూ పెదవిద్యార్థులకు నాణ్యమైన విద్యను తక్కువ ఫీజుతో అందించాలనే లక్ష్యంతో పాఠశాలను నడిపామని అందుకు సహకరించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల వల్లనే సాధ్యమైందని అన్నారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరు ముందుండాలని వారు ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి సూచించడం జరిగింది.

# మా గ్రామానికి ఎన్నికలు నిర్వహించండి

**లేదా విభజించిన డివిజన్ కొనసాగించండి**

**: దబ్బెట భానుచందర్**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** గత గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో ఎలుకలపల్లి గ్రామపంచాయతీలో ఉన్నటువంటి ఎఫ్సీఐ ఎలకలపల్లి గేటు గ్రామాన్ని మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేసి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమయంలో తిరిగి ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడం జరిగింది దీనివల్ల తమ ప్రాంతం ఒక విడత (ఐదు సంవత్సరాలు) స్థానిక సంస్థల ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉండాల్సి వచ్చింది మళ్ళీ ఇటీవలే మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేస్తున్నట్టు ప్రభుత్వం గెజిట్ రిలీజ్ చేయడంతో రామగుండం కార్పొరేషన్ లో 60 డివిజన్ల ప్రతిపాదనలో భాగంగా లక్ష్మీపురం ఎల్కలపల్లిగేటు ఎఫ్సీఐ ఎల్కలపల్లి గేటు ప్రాంతాన్ని కలుపుకొని 18వ డివిజన్ గా ఏర్పాటు చేస్తున్నట్లు ఉంది ఈ మూడు గ్రామాల భూభాగం రెవెన్యూ గ్రామమైనటువంటి ఎల్కలపల్లి శివారు ప్రాంతం కావడం పాలకుర్తి మండలంలో ఉండడం ఎన్ టి పి సి/ ఆర్ ఎఫ్ సి ఎల్ ప్రభావిత గ్రామాలు కావడం ఈ మూడు గ్రామాలు ఒకే దగ్గర ఉండడంతో భద్రతాపరంగా కూడా ఒకే పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండడం ఒక డివిజన్ గా ఏర్పాటు చేయడం ఇక్కడి మూడు ప్రాంతాల ప్రజలకు సుముఖంగా ఉంది ఈ మూడు గ్రామాలను ఒక డివిజన్ గా ఇలాగే కొనసాగిస్తారని అనుకుంటున్న తరుణంలో మళ్లీ డివిజన్ల మార్పు అంటున్నరు. అలాగే త్వరలో గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల వార్తలు రావడంతో మా గ్రామ పంచాయతీని డివిజన్లోనే కొనసాగిస్తారా లేదా గతంలో జరిగినట్లు ఎన్నికల తర్వాత మళ్లీ గ్రామపంచాయతీగా ఏర్పాటు చేస్తారా అనే గందరగోళం స్థానిక ప్రజల్లో నెలకొంది గ్రామ, మండల అధికారులు గానీ డివిజన్ మరియు కార్పొరేషన్ అధికారులు గానీ ఈ గందరగోళానికి తీరదించాల్సిందిగా గ్రామ ప్రజల ప్రక్షాన కోరడం జరుగుతుందని ఈ ప్రాంత యువకుడు దబ్బెట భానుచందర్ తెలిపారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్ లో మొత్తం 13,048 కేసులు పరిష్కారం

**80 సైబర్ క్రైమ్ కేసులలో బాధితులకు**

**రూ 17,66,294//- తిరిగి అందజేత**



**అగ్నిధార న్యూస్,( రామగుండం)** జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఉన్న వివిధ పోలీసు స్టేషన్లలో నమోదై అండర్ ఇన్వెస్టిగేషన్, కోర్టు విచారణలో ఉన్న ( కాం ఫౌండబుల్) బైపిసి కేసులు 536 పరిష్కరించబడ్డాయి. విపత్తు నిర్వహణ కేసులు 1432 పరిష్కరించబడ్డాయి: పెట్టి కేసులు 56 పరిష్కరించబడ్డాయి, ఇ-పెట్టీ కేసులు 8568 పరిష్కరించ బడ్డాయి. డ్రంక్ డ్రైవ్ కేసులు 2456 పరిష్కరించబడ్డాయి. మొత్తం 13,048 కేసులు పరిష్కరించబడ్డాయి, సైబర్ నేరాల కు సంబందించి రామగుండం కమిషనరేట్ పరిధిలో 78 కేసులలో బాధితులకు రిఫండ్ అయినా మొత్తం- 13,08,684/-, సీసీపీఎస్, పోలీస్ స్టేషన్ రామగుండంలో నమోదైన 2కేసులలో బాధితులకు తిరిగి రిఫండ్ అయినా మొత్తం - 4,57,610/- రూపాయలుగా రామగుండం పోలీస్ కమిషనర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, మరియు ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున టార్గెట్ కు మించి కేసులు పరిష్కరించబడినాయి తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులను సిబ్బందిని సిపి అభినందించారు. త్వరలో కోర్టు సిబ్బందికి, ప్రతిరోజు మానిటర్ చేసిన అధికారులకు, త్వరలో రివార్డ్స్ అందజేస్తామని తెలిపారు. కమిషనరేట్ లో వివిధ సమావేశాలు ఏర్పాటు చేస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన రెండు జోన్ ల ప్రధాన న్యాయమూర్తి లకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిరోజు శాంతి భద్రతల సమస్యలను పరిరక్షిస్తూ అదేవిధంగా కోర్టు డ్యూటీ విధులను పర్యవేక్షిస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషిచేసిన అధికారులు సిబ్బంది తదితరులను సీపీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

# జిల్లా కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక





**జిల్లా అధ్యక్షులుగా మల్లావర్జుల వంశీ**

**జిల్లా కార్యదర్శిగా నారాయణదాసు.అశోక్**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** టియుడబ్ల్యుజె పెద్దపల్లి జిల్లా ఎన్నికలు నిర్వహించారు. ఈనెల 14న శనివారం నామినేషన్ల స్వీకరణ చేపట్టారు. వివిధ పదవులకు అనేక మంది నామినేషన్లు దాఖలు చెందిన సీనియర్ల చొరవతో ప్రతీ పోస్టుకు విరమణ అనంతరం ఒక్కొక్క నామినేషన్ మాత్రమే మిగిలినట్లు ఎన్నికల అధికారి ఎలగందుల రవీందర్ ప్రకటించారు. షెడ్యూల్ ప్రకారం ఆదివారం మధ్యాహ్నం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అధ్యక్షులుగా మల్లావర్జుల వంశీ(గోదావరిఖని), ఉపాధ్యక్షులుగా సాదుల సుగుణాకర్, కొమరోజు చంద్రమోహన్, ఆరెల్లి మల్లేష్,పొన్నం శ్రీనివాస్ గౌడ్, బాలే శివప్రసాద్, కార్యదర్శిగా నారాయణదాసు అశోక్, సహాయ కార్యదర్శులుగా గడ్డం రవీందర్ ముత్యాల నరసయ్య, జబ్బార్ ఖాన్ జ్యోతుల ప్రవీణ్, బైరం సతీష్ కుమార్ ఎండీ గౌస్ పాషా కోశాధికారి తగరం రాజయ్య, ఈసి మెంబర్లుగా ఆకుల రమేష్, తిరుమల సురేష్, కొలిపాక మనోహర్ రెడ్డి, గాదే బాలయ్య, దేవర వేణి శ్రీధర్ మల్యాల రమేష్ గౌడ్, గసికంటి రవీందర్ తాళ్ల రమేష్, లక్కాకుల నాగరాజు సిహెచ్. కిరణ్ కుమార్ వర్స శ్రీనివాస్, మంతెన రమేష్ బాషు మియా మామిడి సత్యనారాయణ కన్నం చంద్రమౌళి ఎలువాక కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎలగందుల రవీందర్, సహాయ ఎన్నికల అధికారి గుడ్ల శ్రీనివాస్ ప్రకటించారు. నూతనంగా ఎన్నికన జిల్లా కమిటీ ప్రతినిధులను పలువురు జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. దాడుల వ్యతిరేక కమిటీ జిల్లా కన్వీనర్ గా చింతకింది చంద్రమొగిలి నియామకమయ్యారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించేలా చర్యలు.**

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి నియోజకవర్గంలో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యుజె – ఐజెయు పెద్దపల్లి జిల్లా మూడవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా పూర్వ అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అవసరమైతే సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మాట్లాడాలే యూనియన్ నాయకులతో కలిసి వెళ్దామని అన్నారు. గత ప్రభుత్వం జర్నలిస్టు సమస్యలు విస్మరించిందని, పీసీసీ అధ్యక్ష హోదాలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి నాడు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.


**జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడేది మనమే.**

**టియుడబ్ల్యు ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు**

**విరాహత్ అలీ.**

70 ఏండ్ల సుధీర్ఘ కాలంగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక సంఘం మనదేనని టియుడబ్ల్యుజె – ఐజెయు రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ అన్నారు. పెద్దపల్లి మహాసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఇప్పించింది మన సంఘమేనని గుర్తు చేశారు. దశల వారీగా మన హక్కుల సాధన కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందించి పోరాటానికి సిద్ధం అవుదామని చెప్పారు. శాంతి మార్గంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకపోతే రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమ పోరాటం తప్పదన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంనారాయణ మాట్లాడుతూ మన హక్కుల సాధన కోసం చివరి అంకంగా పోరాటం చేయక తప్పదన్నారు. కలిసికట్టుగా ఉద్యమిస్తేనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్ మాట్లాడుతూ మన జర్నలిస్టు సంఘం కేవలం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసమే కాకుండా, ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై కూడా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు జర్నలిస్టుల కు ఎన్నో సాధించామని, ఇంకా సాధించాల్సిన అనేక సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ మాట్లాడుతూ తన పదవి కాలంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పని చేశానని తెలిపారు.

# శ్రీనుబాబుకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



**అగ్నిధారన్యూస్ కమాన్ పూర్** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీనుబాబు నియామకం అయిన తర్వాత తొలిసారిగా మంథని నియోజక వర్గానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గజ మాలలు వేసి శాలువాలు, పార్టీ కండువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టి పి సి సి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు మాట్లాడుతూ.. మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు చేసిన సేవలను అధిష్టానం గుర్తించి రాష్ట్రస్థాయిలో తనకు కీలకమైన పార్టీ పదవిని ఇవ్వడం జరిగిందన్నారు. మంథని నియోజకవర్గ ప్రజలకు, పార్టీ శ్రేణులకే కాకుండా పెద్దపల్లి జిల్లా తో పాటు, రాష్ట్రవ్యాప్తంగా అందరికీ మరింత సేవ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఈ పదవి బాధ్యతలు అప్పగించిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

# దశదినకర్మ లో పాల్గొని చిత్ర పటానికి నివాళులు

## మాజీ బి సి కమిషనర్ సభ్యులు తల్లోజు ఆచారి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్ మున్సిపాలిటీ కి చెందిన మాజీ కౌన్సిలర్ గోరేటి నరసింహ తండ్రి గోరేటి జంగయ్య గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది.మాజీ కౌన్సిలర్ గోరేటి నరసింహ స్వగృహంలో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి, గోరటి జంగయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో, ఆమనగల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు కర్నాటి విక్రమ్ రెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు చెక్కల లక్ష్మణ్, కల్వకుర్తి అసెంబ్లీ బీజేవైఎం కన్వీనర్ పద్మ అనిల్ కల్వకుర్తి అసెంబ్లీ బిజెపి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, బిజెపి పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సంత్ కబీర్ జాతీయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



**అగ్ని ధార న్యూస్,(రామగుండం):** సంత్ కబీర్ దాస్ 2025 జాతీయ స్థాయి అవార్డు గ్రహీత భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ ను ఆదివారం వాంకిడి జెత్వాన్ బుద్ధ విహార్ లో భారతీయ బౌద్ధ మహాసభ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ యువజన సంఘం,సిద్దార్థ యువజన సంఘంగా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనగారిన దళిత సమాజం చైతన్యం చేయడానికి నిరంతరం పని చేయడంతో ఈ నెల 12 సంత్ కబీర్ దాస్ జాతీయ పురస్కారం అందుకున్నారనీ,ఇలాగే సమాజంలోని పెద్దలు సమాజ ఉన్నతి కోసం పనిచేయలని సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్,భారతీయ బౌద్ధ మహాసభ వాంకిడి మండల అధ్యక్షులు జయరాం ఉప్రే అన్నారు.బుద్ధుడు,అంబేద్కర్ ఆశయ సాధన కొరకు పనిచేయాలని సిపిఐ రాష్ట్ర నాయకులు గోపినాథ్ అన్నారు.తతాగత్ భగవాన్ బుద్ధుడు,సంత్ కబీర్ దాస్,సంత్ గడగే బాబా ,జ్యోతి భా పూలే లను అంబేద్కర్ గురువులుగా భావించి దేశ ప్రజల కొరకు పని చేశారని బౌద్ధ ఉపాసకులు,పాండు జాడే అన్నారు.అనంతరం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి పట్వారీ,ప్రధాన కార్యదర్శి ఉప్రే విజయ్ ,మాజీ ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్, ఉపాధ్యక్షులు హంస రాజ్, సమాజ అధ్యక్షులు రాజేశ్వర,దుర్గం శ్యాం రావు మాజీ అధ్యక్షులు విలాస్, రాజేంద్రప్రసాద్ కార్యదర్శి ప్రతాప్ నాయకులు రోషన్,అరుణ్,మాజీ ఎంపీటీసీ తూఫాన్,తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రభుత్వ పథకాలలో రైతు భరోసా కూడా ఒకటి,దేశానికి వెన్నముక్క వంటి రైతులు పంటలు పండించేందుకు పెట్టుబడి సాయం అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం అన్నదాతల కోసం ఒకేసారి రైతు భరోసా నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు.అని డోకూ రి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకూ దశల వారీగా ఇచ్చిన రైతు భరోసా డబ్బులను ఈసారి ఒకే విడతగా చెల్లించాలి అనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో,ఒకేసారి ఎకరాకు రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం ఇవ్వాలని తీసుకున్న నిర్ణయంతో సోమవారం రోజు నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి అచ్చంపేట శాసనసభ్యులు డా. వంశీకృష్ణ కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి చోరువతో దాదాపు జిల్లాలో 85000 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జామకానున్నాయి.ఈ గొప్ప నిర్ణయం తీసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నాగర్ కర్నూల్ జిల్లా రైతాంగం తరుపున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు.

## పుట్టిన ఊరుకు సేవ చేయడం ఎంతో అదృష్టం

**వెల్దండ మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**పుట్టిన ఊరుకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని వెల్దండ మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి అన్నారు. ఆదివారం వెల్దండ మండలం కొట్ర గ్రామంలో కరాటే మాస్టర్ నీరటి కుమార్ పర్యవేక్షణలో శిక్షణ పొందిన 52 మంది విద్యార్థులకు బెల్టులు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు బెల్టులు అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాల న్నారు. ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో అవసరం ఉందన్నారు.మాస్టర్ కుమార్ తన సొంత ఖర్చులతో పురిటి గడ్డ ఋణం తీర్చుకునే దిశగా ఉచితంగా కరాటే నేర్పించడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలస్వామి, మాజీ ఎంపీటీసీ రాములు, మార్షల్ ఆర్ట్స్ కరాటే గౌరవ అధ్యక్షుడు నాగరాజు గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు జోగయ్య, గండికోట రాజు గ్రామస్తులు ఆంజనేయులు కర్ణాకర్ రావు, రాజు చారి, కృష్ణ, అశోక్ మల్లేష్ శ్రీను విద్యార్థులు ఉన్నారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా..బత్తుల శ్రీనివాస్

**262 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన బత్తుల శ్రీనివాస్**

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 15**మందమర్రి పట్టణం పద్మశాలి సంఘం ఎలక్షన్లు ఆదివారం రోజున దీపక్ నగర్ పద్మశాలి భవనం లో నిర్వహించడం జరిగింది.ఓటింగ్ సమయం ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సాగింది. మొత్తం 470 ఓట్లు ఉండగా.. పద్మశాలి సంఘం ఎలక్షన్ బరిలో బత్తుల శ్రీనివాస్,బత్తుల సతీష్ బాబు,ఎల్.ఎల్.బి నాగేందర్,పోటీ చేయగా.సాయంత్రం ఐదు గంటలకు సంఘం కమిటీ మెంబ ర్లు ఓట్లను లెక్కించగా పోలైన మొత్తం 392 ఓట్లు కాగా బత్తుల శ్రీనివాస్ సంఘం అధ్యక్షునిగా 262 మెజారిటీ ఓట్లతో ముందు సంఖ్యలో ఉండగా బత్తుల సతీష్ బాబు 114 ఓట్లతో రెండో స్థానంలో నిలిచి మూడో స్థానంలో ఎల్ఎల్బి నాగేందర్ 11 కోట్లతో నిలిచారు. అయితే రెండు టర్ములుగా బత్తుల శ్రీనివాస్ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా గెలుపొందడం గమనార్హం.



## మోహన్ బాబుని కాల్చి చంపేస్తానన్న మోహన్ లాల్..

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందింది. భారీ పాన్ ఇండియన్ మూవీగా రూపొందిన కన్నప్ప చిత్రాన్ని జూన్ 27న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. భారీ బడ్జెట్‌తో, స్టార్ కాస్టింగ్‌తో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ విష్ణు కెరీర్‌లో ఒక పెద్ద మైలురాయిగా మారనుంది. ఈ సినిమాలో మంచు మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తుండడంతో పాటు నిర్మాతగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. విశేషం ఏమిటంటే .. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ లాంటి పలు ఇండస్ట్రీ స్టార్ నటులు ఈ చిత్రంలో భాగమవుతున్నారు.అందుకే ఈ సినిమాపై ఓ రేంజ్‌లో హైప్ వచ్చింది. ఇక సినిమా విడుదల సమీపిస్తున్న వేళ, మూవీ ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో, తాజాగా కన్నప్ప ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కేరళలోని కొచ్చిలో ఎంతో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మంచు విష్ణు, మోహన్ బాబు, డైరెక్టర్ ఆంటోనీ తదితర యూనిట్ సభ్యులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్ లాల్ మాట్లాడుతూ .. "ఇప్పటివరకు నేను కలిసిన స్వీటెస్ట్ పర్సన్స్ లో మోహన్ బాబు సర్ ఒకరు. ఆయన సుమారు 600 సినిమాల్లో నటించడం నిజంగా అద్భుతం అంటూ మోహన్ బాబుపై ప్రశంసల వర్షం కురిపించారు. ఇంతలో ఒక సరదా సంభాషణను మోహన్ బాబు.. మోహన్ లాల్‌తో షేర్ చేస్తూ .."మీరు నటించే సినిమాలో నేను విలన్‌గా నటించాలనుంది" అన్నారు. దీనికి మోహన్ లాల్ స్పందిస్తూ.."మీరే హీరో, నేనే విలన్‌గా చేస్తా.. ఆ ఛాన్స్ నాకు ఇవ్వండి" అంటూ నవ్వుతూ చెప్పారు.ఆంటోనీ ఇది సాధ్యమవుతుందా అని మోహన్ లాల్ కింద ఉన్న డైరెక్టర్ ను అడగ్గానే ఆయన ఓకే అన్నారు. వెంటనే మోహన్ లాల్ నవ్వుతూ.. "నేను విలన్ అయితే ఫస్ట్ సీన్‌లోనే మిమ్మల్ని కాల్చి చంపేస్తా అని అన్నారు. అయితే మోహన్ లాల్ ఈ మాటలు మలయాళంలో చెప్పడంతో మోహన్ బాబుకి అర్థం కాలేదు. వెంటనే విష్ణు వాటిని తెలుగులోకి అనువదించగా, మోహన్ బాబు నవ్వుతూ "వద్దు వద్దు,, అలా చేయొద్దు" అంటూ రియాక్ట్ అయ్యారు. ప్రస్తుతం ఈ సరదా సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అభిమానులు ఈ కాంబినేషన్‌ని తెరపై చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## లోకల్ ట్రైన్‌లో హీరోయిన్‌తో అసభ్య ప్రవర్తన..



ప్రస్తుతం దక్షిణాది సినిమా పరిశ్రమలో టాప్ హీరోయిన్లలో ఆమె ఒకరు. తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటించిన ఆమె.. ఇప్పుడు తెలుగులో తొలి సినిమా చేస్తుంది. ఈ క్రమంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. తనకు ముంబై లోకల్ ట్రైన్ లో ఎదురైన ఓ చేదు సంఘటనను పంచుకుంది. ముంబై లోకల్ ట్రైన్ లో ప్రయాణిస్తున్న సమయంలో తనతో ఓ వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడని.. తన స్నేహితులతో కలిసి రాత్రి సమయంలో ఓ లోకల్ ట్రైన్ లో వెళ్తుండగా.. కంపార్ట్మెంట్ వద్ద ఉన్న గ్లాస్ డోర్ నుంచి ఓ వ్యక్తి తమ వైపు చూస్తూ ముద్దిస్తావా అని సైగలు చేశాడని చెప్పుకొచ్చింది. ఆ సమయంలో తాను ఎంతో భయాందోళనకు గురయ్యానని.. ముంబైలాంటి నగరంలో మహిళల భద్రత లేదని చెప్పుకొచ్చింది. తాజాగా ఈ హీరోయిన్ కామెంట్స్ పై ముంబై పోలీసులు రియాక్ట్ అయ్యారు. ఇంతకీ ఈ హీరోయిన్ ఎవరో తెలుసా.. ? తనే రాజాసాబ్ బ్యూటీ మాళవిక మోహనన్. ప్రస్తుతం రాజాసాబ్ చిత్రంలో నటిస్తున్న మాళవిక మోహనన్.. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని చెప్పుకొచ్చింది. ఆమె కామెంట్స్ పై ముంబై పోలీసులు స్పందించారు. "మాళవిక గారు మేము మీ చెప్పిన విషయాలు చూశారు. మీకెదురైన అనుభవాన్ని పంచుకున్నారు. నగరలో మహిళల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనల అనుభవాలు చాలా కాలం వరకు ప్రభావాన్ని చూపిస్తుంటాయి. నగంరోల రోజులో ఏ సమయంలోనైనా .. లేదా ఎక్కడైనా ప్రయత్నిస్తుంటే దయచేసి 112, 100 నంబర్స్ కు కాల్ చేయండి. మేము వీలైనంత త్వరగా మీకు అండగా నిలుస్తాము " అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ముంబై పోలీసుల ట్వీట్ నెట్టింట వైరలవుతుంది. ఇదిలా ఉంటే.. మాళవిక మోహనన్.. తమిళంలో సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన పెట్ట సినిమాతో ఎక్కువగా ఫేమస్ అయ్యింది. ప్రస్తుతం డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న హారర్ కామెడీ డ్రామా రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది. ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీతోనే మాళవిక తెలుగు తెరకు పరిచయం కాబోతుంది. త్వరలోనే ఈ మూవీ టీజర్ రిలీజ్ కానుంది.



## ప్రభాస్ 'ది రాజాసాబ్' టీజర్.. టైమ్ ఫిక్స్ చేసిన టీమ్



ఇంటర్నెట్ డెస్క్: ప్రభాస్ అభిమానులు ఎప్పుడెప్పుడా? అని ఎదురు చూస్తున్న తరుణం రాబోతోంది. ఆయన కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న మూవీ అప్‌డేట్ గురించి అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో చిత్ర నిర్మాణ సంస్థ టీజర్ అప్‌డేట్‌ను ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే. జూన్ 16న టీజర్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఇప్పుడు సమయాన్ని కూడా ప్రకటించింది. జూన్ 16, ఉదయం 10.52గంటలకు టీజర్‌ను విడుదల చేయనున్నట్లు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ తెలిపింది. ప్రభాస్ సరికొత్త అవతార్‌లో కనిపించనున్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్' పైనే ఉంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్, సంజయ్‌దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన వీడియోలు, పోస్టర్‌లు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి.

## 'కాంతార' షూటింగ్‌లో నటుడు రిషబ్ షెట్టికి ప్రమాదం

కన్నడ నటుడు రిషబ్ షెట్టి నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ కాంతార చాప్టర్1కి వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. గతేడాది ఈ సినిమాలో నటిస్తున్న జూనియర్ ఆర్టిస్ట్‌లు ప్రయాణిస్తున్న వ్యాన్‌కు ప్రమాదం చోటు చేసుకోగా.. ఆ తర్వాత కొన్నిరోజులకే కపిల్ అనే నటుడు నదిలో కొట్టుకుపోయి చనిపోయాడు. మరోవైపు అదే నెలలో రాకేశ్ పూజారి అనే మరో నటుడు గుండెపోటుతో కన్నుమూయగా.. నిన్న శనివారం రోజున కాంతారలో నటిస్తున్న మిమిక్రీ ఆర్టిస్ట్ కళాభవన్ నిజూ (43) సైతం గుండెపోటుతో మృతి చెందాడు. అయితే ఈ సంఘటనలు మరవకముందే మరో ప్రమాదం చోటు చేసుకుంది. అయితే ఈ ప్రమాదంలో నటుడు రిషభ్ షెట్టి కూడా ఉండడం విశేషం. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం కర్ణాటకలోని మాణి జలాశయం వద్ద జరుగుతుండగా.. ఈ షూటింగ్‌లో పాల్గొన్న నటుడు రిషభ్‌షెట్టితో పాటు 30 మంది ఆర్టిస్ట్‌లు కలిసి ప్రయాణిస్తున్న బోట్ ప్రమాదం చోటు చేసుకున్నట్లు సమాచారం. దీంతో వెంటనే వారందరూ ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారు. ఈ ఘటనలో కెమెరాతో పాటు సాంకేతిక పరికారలు కొట్టుకుపోగా.. రిషభ్‌తో పాటు పలువురు నటులు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
RNI TITLE CODE:TELTEL/2024/89359 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com